17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 13 నవంబర్ 2024 | పేజీలు 14

## అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల దాడులు

**– గత వారం రోజుల్లో జిల్లా పోలీసుల ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వివరాలు : – జిల్లా ఎస్పీ పి.జగదీష్**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది గత వారం రోజులలో మట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకున్నారు. రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు చేపట్టి కేసులు కూడా నమోదు చేశారు. హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 3,417 కేసులు నమోదు చేశారు. రూ. 9,02,927/- లు ఫైన్స్ వేశారు. పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజల బతుకులను ఛిద్రం చేస్తున్న మట్కా, పేకాటలపై విస్తృత దాడులు

మిగతా 2లో

## అపార్ జనరేషన్ సకాలంలో జరగకపోతే కఠిన చర్యలు

**– విద్యా, అనుబంధ శాఖల సమీక్షలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జిల్లాలో అపార్ జనరేషన్ సకాలంలో పూర్తిగా జరగకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం పాఠశాల విద్యా శాఖపై విద్యా, అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యుడైస్ 2024-25 కింద జిల్లాలో మొత్తం 3,70,767 మంది విద్యార్థులు ఉండగా, ఇప్పటివరకు 2,17,892 మంది విద్యార్థుల అపార్ జనరేషన్ పూర్తిచేసి 58,77 శాతం మాత్రమే పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 1,52,875 మంది విద్యార్థులకు అపార్ జనరేషన్ పూర్తి చేయాల్సి ఉందన్నారు. అపార్ జనరేషన్ లో వెనుకబడి ఉండడం తగదని, సీరియస్ గా ఈ ప్రక్రియను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్క పాఠశాలకు డిజిటల్ అసిస్టెంట్ ను కేటాయించాలని, వారికి అపార్ జనరేషన్ పనిని అప్పగించాలని డిపిఓని ఆదేశించారు. ఆధార్ నోడల్ అధికారి, డిపిఓలు జాయింట్ గా డిజిటల్ అసిస్టెంట్లకు ఏం చేయలేనిది చెప్పాలన్నారు. ప్రతి మండలాన్ని రెండుగా విభజించి ఇద్దరు ఎంఈఓలకు సగం చొప్పున పాఠశాలలను కేటాయిస్తూ సర్క్యులర్ ఇవ్వాలన్నారు. జిల్లాలో 174 ఆధార్ కిట్లు ఉండగా, అందులో 64 మరమ్మతులు చేయాల్సి ఉండడంతో మిగిలిన 110 ఆధార్ కిట్లు సచివాలయాలు, మీసేవ, పాస్పోర్ట్ కార్యాలయాల్లో ఉండగా, వాటికి రెండు షిఫ్టుల వారిగా సిబ్బందిని నియమించి అపార్ జనరేషన్ వేగంగా చేయించాలన్నారు.

మిగతా 2లో

## జపాన్ బృందంతో జేఎన్టీయూ విసి సమావేశం..

**– వివిధ కోర్సుల గురించి వివరించిన ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్**
జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు మంగళవారం జపాన్ బృందంతో విజయవాడ లో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. జె.ఎన్.టి.యు. అనంతపురం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ జె.ఎన్.టి.యు.ఏ. కింద 16 వివిధ యూజీ, కోర్సులు, 28 పీజీ, కోర్సులు, 05 ఫార్మసీ యూజీ, కోర్సులు, 05 పీజీ ఫార్మసీ కోర్సులు ఉన్నాయని తెలిపారు. జె.ఎన్.టి.యు.ఏ. కింద 04 అనుబంధ కళాశాలలు, 67 ఇంజినీరింగ్ కళాశాలలు, 36 ఫార్మసీ కళాశాలలు, 12 ఎంబీఏ, ఎంసీఏ కళాశాలలు, ఉన్నాయని, దీనితో పాటు ప్రత్యేకంగా పీహెచ్డీ ప్రోగ్రాములు ఆఫర్ చేస్తున్నామని చెప్పారు. ప్రపంచంలో ఉన్న ఐ సి సి ఆర్ దేశాల విద్యార్థుల సౌలభ్యం కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనితో పాటు అంతర్జాతీయ ఒప్పందాల కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ఉన్నదని చెబుతూ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని వివరించారు.

స్ట్రక్చరల్ ఇంజినీరింగ్, మెకా ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్, వి ఎల్ ఎస్ ఐ, సెమీ కండెక్టర్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మొదలైన కోర్సులలో ఇతర దేశాల విశ్వవిద్యాలయాతో స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ కోసం ప్రయిత్నాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇంజినీరింగ్, ఫార్మసీ అధ్యాపకుల సామర్థ్యాలు మెరుగు పరచడం కోసం విశ్వవిద్యాలయం అనేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో జపాన్ బృందం లో టొయామా డిస్ట్రిక్ట్ తరపున పరిశ్రమల వ్యవహారాల డైరెక్టర్, హాంగో యు మిస్, టొయామా తరపున ఆంధ్రప్రదేశ్ వ్యవహారాల చూసే ఐ టొబో, డైరెక్టర్ అఫ్ ఇండస్ట్రియల్ ట్రేడ్ మురాటా, అకిరో యొకాటా వారు పాల్గొన్నారు.



08లో

## విధేయునికే పట్టం..

## వైద్యం పేరుతో మోసం..!!

**– నగరంలోని చంద్ర ఆసుపత్రిలో రోగుల ఆందోళన – పట్టించుకోని యాజమాన్యం**
**– వైద్యం కోసం రెండు రోజుల క్రితం 9 మందిని తీసుకొచ్చిన ఆసుపత్రి యాజమాన్యం**
**– ఎలాంటి వైద్యం అందిస్తున్నారని ప్రశ్నించడంతో వారిని బెదిరించిన ఆసుపత్రి సిబ్బంది**






**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని చంద్ర ఆసుపత్రిలో వైద్యం పేరుతో మోసం చేస్తున్నారని రోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశానికి సంబంధించి బాధితులు తెలిపిన మేరకు పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లాలోని అమరాపురం మండలం వలస గ్రామానికి చెందిన 9 మంది వృద్ధులను గ్రామంలో ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వారిని వైద్య చికిత్సల నిమిత్తం రెండు రోజుల క్రితం నగరంలోని చంద్ర ఆసుపత్రికి తరలించారు. కేవలం చిన్నపాటి ఆరోగ్య సమస్యలతో ఉన్న గ్రామానికి చెందిన చంద్రప్ప, నరసింహప్ప, సుబ్బారెడ్డి, హనుమంత రాయుడు చంద్రప్ప తో పాటు మరో నలుగురిని ఆసుపత్రికి తరలించి వివిధ రకాలైన వైద్య చికిత్సలను నిర్వహించారు. కేవలం మోకాళ్ళ నొప్పులు, శ్వాస తీసుకునేందుకు ఇబ్బందిగా ఉన్న వారిని గత రెండు రోజులుగా ఎలాంటి వైద్య చికిత్సలు అందించారని, వారి ఆరోగ్య పరిస్థితి పై గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకపోయినా రెండు రోజులుగా వారికి ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారంటూ వారు ఆందోళన పడ్డారు. దీంతో విషయాన్ని చంద్రప్ప కుమార్తె మంజుల కు చేరవేశారు. ఆమె మంగళవారం సాయంత్రం

మిగతా 2లో

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి

### – మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ



తాడిపత్రి, మేజర్ న్యూస్ :తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణతో భారతీయ జనతా పార్టీ సభ్యులు కలిసి పట్టణంలో అంబేద్కర్ నగర్ లో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు చెత్త, అండర్ డ్రైనేజీ, సిసి రోడ్లలో గుంతల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో, వెంటనే మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ అంబేద్కర్ నగర్ లో ఉన్న సచివాలయ సిబ్బంది అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరగా పరిష్కరించి , ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా అవగాహన కల్పించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ అధ్యక్షులు మైదుకూరు ఆంజనేయులు , కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బాల కంబగిరి పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో వ్యవసాయం, ఆరోగ్యం, కులవృత్తులకు అధిక ప్రాధాన్యత..



శింగనమల,మేజర్ న్యూస్ : రాష్ట్ర బడ్జెట్ వ్యవసాయం, ఆరోగ్యం, కులవృత్తులకు అధిక ప్రాధాన్యతను కల్పించారని జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు మాసూలు చంద్ర మోహన్ తెలియజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ శాసనసభలో కూటమి ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ స్వర్ణాంధ్ర సాధనకు బాటలు వేస్తోందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలందరికి ప్రయోజనం పొందే బడ్జెట్ ను ప్రకటించడం గమనార్హం అన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు కూడా బడ్జెట్ లో డబ్బులు కేటాయించడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేయడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయం,ఆరోగ్యం,చేనేత, కులవృత్తులకు బడ్జెట్ లో పెద్దపీట వేసిందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల పై దృష్టి సారించడం జరిగిందన్నారు.ఈ బడ్జెట్ పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఓ మైలురాయిగా నిలుస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, శాసనసభ్యులు బండారు శ్రావణి శ్రీ, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రత్యేక గ్రామసభను సద్వినియోగం చేసుకోండి : తహసిల్దార్




అమడగూరు, మేజర్ న్యూస్, మండల కేంద్రం లోని స్థానిక ఆర్డిటి కార్యాల యంలో మంగళవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక( గ్రామసభ ను) తహసిల్దార్ రామనాథ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రామనాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఈనెల 4 నుంచి మండలంలో అన్ని రెవెన్యూ గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలు, రేషన్, ఇళ్ల స్థలాలు, తదితర సమస్యలపై గ్రామ సభలు నిర్వహిస్తుం దన్నారు. అందులో భాగంగా ఆమడగూరు లో గ్రామసభ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామ సభను ద్దేశించి తహసిల్దార్ రామనాథరెడ్డి మాట్లాడుతూ ఆమడగూరు రెవెన్యూ గ్రామంలో భూ సమస్యలు, రేషన్, ఇళ్ల స్థలాలు, తదితర సమస్యలు ఉన్న ప్రజలు గ్రామసభలో అర్జీలు సమర్పించుకుంటే వెంటనే ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఆన్ లైన్ లో పొందపరచి అర్హత కలిగిన అర్జీలను పరిష్కరిస్తామన్నారు. పులుకుంటపల్లిలో గ్రామ సభలో వచ్చిన అర్జీలను ఆన్లైన్లో పొంద పరచి అర్హులైతే వారికి తగిన న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత డిఎస్సీ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోండి

### – జిల్లా బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు ఖుష్బు కొఠారి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్ )పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు జిల్లా బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఇవ్వనున్న ఉచిత డిఎస్సీ శిక్షణ ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు ఖుష్బు కొఠారి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.మొత్తం 220 మంది ఉచిత డిఎస్సీ శిక్షణకు విద్యార్థులను ఎంపిక చేయనున్నామని,ఇందులో బీసీలకు 66శాతం,ఎస్సీలకు 20శాతం, ఎస్టీలకు 14శాతం,ఈబీసీ అభ్యర్థుల నుండి ఈడబ్ల్యూఎస్ కోటా కింద 10శాతం సీట్లు కేటాయించినట్లు ఆమె తెలిపారు. రైతులు ఈనెల 14 లోపు దరఖాస్తు చేసుకోవాలని, తెలిపారు. ఉచిత డిఎస్సీ శిక్షణ ఈనెల 16 నుండి 60 రోజుల నుండి ప్రారంభమవుతుందని, శిక్షణ కాలంలో 75శాతం హాజరైన అభ్యర్థులకు స్టైఫండ్, స్టడీ మెటీరియల్ అందచేయనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు అభ్యర్థులు ఫోన్ నెం. 08554-275575, సెల్ ఫోన్ నెం. 7799043773కు సంప్రదించాలని తెలిపారు.

# అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల దాడులు

మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి 12 కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో 59 మందిని అరెస్టు చేసి రూ.1,91,390/- నగదు సీజ్ చేశారు. మట్కాకు సం బంధించి కేసు నమోదు చేసి ఒకరిని అరెస్టు చేశారు. వీరి నుండి రూ. 40,000/-ల నగదు స్వాధీనం చేసుకున్నారు. బహిరంగప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 496 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 82 కేసులు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో రాత్రి వేళ జిల్లాలో కొనసాగుతోన్న గస్తీ....బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద పటిష్ట భద్రత చేపట్టారు. గంజాయి, తదితర మాదక ద్రవ్యాలు... అక్రమ మద్యం, నాటు సారా, తదితరాలు అక్రమ రవాణా జరుగకుండా క్షుణ్ణంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. సమస్యాత్మక/ ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లోని పోలీస్ పికెట్ల సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఆకస్మిక తనిఖీలు , పల్లెనిద్రలు చేపట్టారు.

# అపార్ జనరేషన్ సకాలంలో జరగకపోతే కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి

110 ఆధార్ సెంటర్లకు సంబంధించి షెడ్యూల్ తయారు చేయాలని, వాటి గురించి ప్రచారం నిర్వహించి అపార్ జనరేషన్ వేగవంతంగా జరిగేలా ఆధార్ నోడల్ అధికారి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు 10,000 అపార్ జనరేషన్ చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 17,901 మంది డ్రాప్ అవుట్ లు ఉండగా, ఇందుకు సంబంధించిన మొత్తం రిపోర్టును వెంటనే అందజేయాలన్నారు. టీచర్ అటెండెన్స్ రిపోర్ట్, టీచర్ ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్ పూర్తిస్థాయిలో ఉండాలని, క్షేత్రస్థాయిలో టీచర్లు సమయానికి పాఠశాలకు రావాలని, విద్యార్థుల అటెండెన్స్ మరింత పెరగాలన్నారు. పాఠశాలల తనిఖీకి సంబంధించి ఆర్జెడి, డీఈవో, డిప్యూటీ డీఈవో, ఎంఈఓలు వారికి కేటాయించిన లక్ష్యాల ప్రకారం పూర్తి శాతం తనిఖీలు చేయాలని, హెడ్మాస్టర్ల తనిఖీలు కూడా 100 శాతం జరగాలన్నారు. పిఎంశ్రీ ప్లేగ్రౌండ్ లకు సంబంధించి 92 మంజూరు కాగా, 48 ఇప్పటికే పూర్తికాగా, మరో 44 పురోగతిలో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విద్యా సెక్టార్ లో ఉన్న అనుబంధ శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించిన నోట్స్ తయారు చేసి 24 గంటల్లో తమకు అందించాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఈఓ ప్రసాద్ బాబు, డిపిఓ నాగరాజునాయుడు, సోషల్ వెల్ఫేర్ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, సమగ్ర శిక్ష ఏపిసి నాగరాజు, ఆధార్ నోడల్ అధికారి నారపరెడ్డి, ఏపిఈడబ్ల్యూఐడిసి ఈఈ రమణారెడ్డి, డీఈఈ జయరాములు, సీఎంఓ గోపాల్, ఏఎంఓ చంద్రశేఖర్ రెడ్డి, ఏపీఎం నాగరాజు, ఎంఈఓలు పాల్గొన్నారు.

# వైద్యం పేరుతో మోసం..!!

మొదటి పేజీ తరువాయి

ఆసుపత్రి కి చేరుకుని సంబంధిత వైద్య అధికారుల అంశానికి సంబంధించి పూర్తి వివరాలను అడిగారు. దీంతో అక్కడ ఉన్న ఆసుపత్రికి చెందిన సిబ్బంది వారితో దురుసుగా ప్రవర్తించారు. ఎలాంటి వైద్య సేవలు చేస్తున్నారని ప్రశ్నించగా వారిని తాము మీకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదంటూ వారిపై బెదిరింపులకు దిగారు. సామాన్యంగా ఆరోగ్యశ్రీ పథకం కింద వీరికి వైద్య సేవలు అందిస్తున్న నేపథ్యంలో అందించిన వైద్యానికి సంబంధించిన నివేదికలు అందించాలని కోరారు. వాటిని ఎలాంటి పరిస్థితుల్లోనూ మీకు అందించే అవసరం లేదంటూ వారిపై ఇష్టానుసారంగా వ్యవహరించారు. దీంతో భయాందోళన చెందినవారు డయల్ 100 కు అనంతరం మీడియా మిత్రులకు సమాచారాన్ని అందించారు. దీంతో అక్కడ కి చేరుకున్న పోలీసులు మీడియా న చూసి సంబంధిత ఆసుపత్రి యాజమాన్య సిబ్బంది లేకపోవడంతో ఇతర వైద్యులు వారికి సర్దుబాటు చేశారు. వారికి సంబంధించి ఎలాంటి వైద్య సేవలు అందించారు అన అంశాలు తనకు తెలియదని ప్రస్తుతం వారిని వారి గ్రామానికి పంపించేందుకు ఏర్పాట్లు చేస్తామని సమాధానం చెప్పారు. వారికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకపోయినప్పటికీ వారిని వైద్య సేవల పేరుతో ఆసుపత్రికి ఎందుకు తరలించారు అనేది ప్రస్తుతం ప్రశ్నార్ధకంగా మారింది. ప్రధానంగా ఈ అంశంలో వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన, ఆరోగ్యశ్రీ కి సంబంధించిన అధికారులు పూర్తి నిద్రవస్థలో ఉండడంతో ప్రస్తుతం ఈ అంశాలలో అనేక అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో జిల్లా నుంచి కర్నూలు జిల్లాకు తరలించి వారికి వైద్య సేవలను అందించినట్లు వ్యవహారాన్ని నడిపారని తీవ్రమైన విమర్శలు వచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం ఆయా గ్రామాలలో వైద్య శిబిరాల పేరుతో అక్కడి ప్రజలకు అవసరం లేకపోయినా వారిపై వైద్య సేవ తో అదనపు చికిత్సలను అందిస్తున్నారని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు తమ అలసత్వాన్ని వీడకపోవడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని విమర్శిస్తున్నారు. ఈ వ్యవహారంలో ఎవరికి వారు తమ వాటాలతో పేదల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శిస్తున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా నుంచి ఇంతటి దుర్భరమైన పరిస్థితి నెలకొని ఉంటే రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితి కొనసాగుతుందో అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# కూటమి ప్రభుత్వంతోనే ఎస్సీ, ఎస్టీలకు న్యాయం



**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ బడ్జెట్ లో ఎస్సీ ఎస్టీలకు నిధులు కేటాయింపు చేయడం చాలా సంతోషకరం అంటూ లితెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో నేడు సాంఘిక సంక్షేమ, గిరిజన కార్యాలయం వద్ద థాంక్యూ %జడిబి% సార్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి చిత్రపటానికి పాలాభిషేకంలి చేసి సంక్షేమ పథకాలకు అర్హత కలిగిన మహిళలు స్వీట్లు ఉంచుకొని తింటు సంతోష పడుతూ కార్యక్రమం జరుపుకోవడం జరిగింది . నాడు వైయస్సార్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు అభివృద్ధి కి దూరమై అన్ని అర్హతలు ఉండి కూడా నిరుపేదల గా ఆర్థికంగా ఇబ్బందులకు గురి అవ్వడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అదేవిధంగా యువగలం పాదయాత్రలో నారా లోకేష్ బాబు ఇచ్చిన మాట ప్రకారం నిన్నటి రోజున ఎస్సీ వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు18497కోట్లు ఎస్టీలకు 7557 కోట్ల రూపాయలను బడ్జెట్లో కేటాయించడం, అదేవిధంగా అర్హత కలిగిన నిరుపేద వారికి ఆర్థికంగా బలపడేందుకు లక్ష నుంచి మూడు లక్షల వరకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలని నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అంటూ కచ్చితంగా బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే అది కేవలం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యం అంటూ ముఖ్యంగా నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువు కొరకు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ సకాలంలో అందే విధంగా నేరుగా కళాశాల యాజమాన్యం వరకే ఫీజు బకాయిలను మంజూరు చేయాలని నిర్ణయం తీసుకోవడం నిరుద్యోగ ఎస్సీ ఎస్టీ వారికి భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఏర్పాటు చేయాలని తీసుకున్న నిర్ణయం చాలా సంతోషకరం అంటూ పెద్ద ఎత్తున కార్యక్రమం జరపడం జరిగింది.ఈ కార్యక్రమంలో లితెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ , TNSF జిల్లా కార్యదర్శి శివ, దళిత సంఘం జిల్లా కార్యదర్శి శేఖర్ బాబు, కుమార్ ,ఎస్సీ సెల్ నాయకులు నాగార్జున ,ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు నారాయణస్వామి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

**-రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా మలేరియా అధికారి ఓబులు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం విధిగా నిర్వహించాలని జిల్లా మలేరియా అధికారి ఓబులు సూచించారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా అధికారి ఓబులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ రికార్డులు పరిశీలించారు. గ్రామాల్లో కీటక జనీత వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున అవసరమైన జాగ్రత్తలు పాటించాలని వైద్య ఆరోగ్య సిబ్బందికి తెలిపారు. వైద్యాధికారి డాక్టర్ పావని తో మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ లాంటి విష జ్వరాలు సోకకుండా ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ఆరోగ్య సిబ్బందికి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎమ్ ఓ సత్యనారాయణ, రిజర్వు సబ్ యూనిట్ అధికారి గిరిధర్ రెడ్డి, సిహెచ్ఓ నాగ రంగయ్య, సూపర్వైజర్ శేఖర్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చదివిన పాఠశాల రుణం తీర్చుకున్న పూర్వ విద్యార్థి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి పదవ తరగతి 2000 సంవత్సరంలో చదివిన విద్యార్థి పి హరి ప్రసాద్ రెడ్డి చదువుకున్న బడి రుణం తీర్చుకుందాం అనే కార్యక్రమంలో భాగంగా తన చదువుకున్న పాఠశాలకు 15000రూపాయల విలువ గల ఎస్ టైప్ చైర్స్ పాఠశాలకు ఇవ్వడం జరిగింది. పాఠశాలకు ఎస్ టైప్ చైర్స్ ఇచ్చిన విద్యార్థి హరి ప్రసాద్ రెడ్డిని ఎంఈఓ లు మల్లారెడ్డి, హరికృష్ణ ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు పాఠశాల కమిటీ చైర్మన్ రుద్రయ్య అభినందించడం జరిగింది. పాఠశాలకు ఎస్ టైప్ చైర్స్ రావడానికి సహకరించిన సిఆర్పి శంకర్ కూడా అభినందనలు తెలిపారు.

## వైసిపి కన్వీనర్ పదవికి రాజీనామా చేసిన చిక్కన్న



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి దాదాపు పది సంవత్సరాలుగా కనేకల్లు మండల కన్వీనర్ గా పనిచేసిన ఆలూరు చిక్కన్న మంగళవారం ఆ పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఒక ప్రెస్ మీట్ పెట్టి ఆయన ఈ విషయాన్ని తెలియజేశారు. తనకు ఆరోగ్యం సరిగా లేదని కార్యక్రమాలలో చురుకగా పాల్గొనలేకపోతున్నందువలన పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో మండల నాయకులతో తనకు ఎలాంటి విభేదాలు లేవని ఆరోగ్యరీత్యా రాజీనామా చేసిన తెలిపారు 10 సంవత్సరాలుగా మా వెంట ఉండి నన్ను ఇంతగా ఎదుగుదలకు చేసిన కార్యకర్తలకు ఎప్పుడు రుణపడి ఉంటాను అన్నారు. తన ప్రాణం ఉన్నంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానన్నారు.

## దళితుల అభివృద్ధే చంద్రబాబు ధ్యేయం

**-రూ.18,487కోట్ల నిధులు కేటాయింపు**

**-అధికార ప్రతినిధి అంజిబాబు**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** దళిత అభ్యుదయమే లక్ష్యంగా బడ్జెట్లో ఎస్సీల సంక్షేమం కోసం రూ. 18,497కోట్ల భారీగా నిధులను కేటాయించినందుకు జిల్లా ఎస్సీసెల్ అధికార ప్రతినిధి హనకనహల్ అంజిబాబు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలతో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ళలో దళితులకు ఇచ్చిన మాటతప్పి వైఎస్ జగన్మోహన్ రెడ్డి యావత్ దళిత జాతిని నట్టేటముంచాడన్నారు. అభివృద్ధికి ఆమడదూరంలో ఉంచి దళితులపై పైశాచిక దాడులు జరిపి రాక్షసానందం పొందాడు. రాష్ట్రవ్యాప్తంగా హత్యలు, అత్యాచారాలు,అవమానాలు చేస్తూ 6వేల మందిని రకరకాల ఇబ్బందులకు గురి చేశాడన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే నారా చంద్రబాబునాయుడు మొదట దళితులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో భారీ నిధులను దళిత సామాజికవర్గానికి కేటాయించడం చాలా సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ లాలెప్ప, మాజీ ఉపసర్పంచ్ ఆనంద్ రాజ్, బిటి రమేష్, చంద్రశేఖర్ గుప్తా, టౌన్ కన్వీనర్ అనిల్ చౌదరి, ముజ్జు, మాబుసాబ్,రమేష్,వెంకటేష్ చౌదరి, కలేకుర్తి మల్లి, బ్రహ్మసముద్రం శివరాజ్, వన్నూరు స్వామి, ప్రసాద్, తమ్మరాజు, బెనకల్ రామలింగ, తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోండి

**- ఉద్యానాధికారి కృష్ణ తేజ**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం డివిజన్ నందు ఉద్యాన అధికారి ఎం కృష్ణ తేజ షెడ్ నెట్ నర్సరీలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి ఎం కృష్ణ తేజ మాట్లాడుతూ కళ్యాణదుర్గం డివిజన్ నందు, మరియు బెలుగుప్ప మండలం నందు ఉన్న నర్సరీ నిర్వాహకులకు నర్సరీ చట్టం 2010 ప్రకారం నర్సరీ లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు. నర్సరీ యజమానులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు విత్తనాల ప్యాకెట్ మీద విత్తన రకము, లాట్ నెంబరు, కంపెనీ యొక్క విత్తన లేబుల్ ని చూసి నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. విత్తనాలు కొన్న ఒరిజినల్ రసీదును జాగ్రత్తగా భద్రపరచుకుని నర్సరీ రిజిస్టర్ నందు నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. నర్సరీ రిజిస్టర్ లను మరియు ఎప్పటికప్పుడు నారు యొక్క ధరల పట్టికను నర్సరీ బయట డిస్ప్లే చేయవలసిందిగా చెప్పడం జరిగింది. అలాగే బిల్ బుక్కులు మరియు నారు కొన్న రైతులకు కచ్చితంగా కొన్న రసీదులను ఇవ్వాలన్నారు. అలాగే ఎవరైనా నాసిరకం కూరగాయల నారును విక్రయించిన మరియు అధిక ధరలకు అమ్మిన ఆ నర్సరీ యాజమాన్యంపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రిజిస్ట్రేషన్ చేయించకుండా ఉన్నవారికి నోటీస్ కూడా జారీ చేయడం జరిగింది, కొత్తగా షెడ్ నెట్ నర్సరీలను ఏర్పాటు చేసుకునే వారు కూడా రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని మరియు రెన్యువల్ చేసుకోవాల్సిన నర్సరీలు ఏమైనా ఉన్నా ఆ నర్సరీ యజమా నులు రెన్యువల్ చేసుకోవాలన్నారు. ఇకపై లైసెన్సు లేకుండా కూరగాయల నారును విక్రయించే నర్సరీ యాజమాన్యంపై శాఖపరమైన చర్యలు కచ్చితంగా తీసుకోబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి ఎం కృష్ణ తేజ, ఆర్ఎస్కె సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## అమ్మవారి ఆలయ నిర్మాణానికి రూ.2లక్షల విరాళం

**-సేవ్ టెంపుల్స్ ప్రోత్సాహంతో విరాళం అందించిన దాతలు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుదగవి గ్రామంలో మారెమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి రూ. 2లక్షల విరాళం అందించిన దాతలు ఆంజనేయులు, పుప్పాల నాగమణి, వారిని ప్రోత్సహించిన అమెరికాలోని డల్లాస్ ప్రాంతంలో ఉన్న గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్, సేవ్ టెంపుల్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ వెలగపూడి ప్రకాష్ రావు, సూర్య దేవాలయం జీర్ణోదరణ వ్యవస్థాపకులు కాశీభట్ల అనంతరాయ శర్మ కు శ్రీ సూర్యనారాయణ దేవాలయం చైర్మన్ చిరంజీవి, స్థానికులు ఈశ్వరప్ప, బండారు ఎర్రి స్వామి ధన్యవాదములు తెలిపారు. ఆలయ జీర్నోద్ధరణ కు ప్రకటించిన రూ. 2లక్షల విరాళాన్ని మంగళవారం మాజీ సర్పంచ్ చిరంజీవి ఆలయ నిర్వాహకులకు అందజేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో కొల్లాపూరమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఆర్థిక చేయూత అందించాలని స్థానికులు తనను సంప్రదించినట్లు చిరంజీవి తెలిపారు. గ్రామస్తుల వినతి మేరకు శ్రీ సూర్యనారాయణ స్వామి జీర్నోర్ధరణ వ్యవస్థాపకులు కాశీభట్ల అనంతరాయ శర్మను కలిసి ఆలయ జీర్నోర్ధరణ తమ వంతు తోడ్పాటు అందించాలని కోరగా ఆయన స్పందించినట్లు తెలిపారు. కాశీభట్ల అనంతరాయ శర్మ అమెరికాలోని డల్లాస్ ప్రాంతంలో ఉన్న గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్, సేవ్ టెంపుల్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ వెలగపూడి ప్రకాష్ రావు ను సంప్రదించగా, ఆయన సౌజన్యంతో దాతలు ఆంజనేయులు, పుప్పాల నాగమణి అమ్మవారి ఆలయం ఏర్పాటుకు విరాళం ప్రకటించినట్లు హర్ష వ్యక్తం చేశారు. గ్రామస్తుల తరపున దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయ చైర్మన్ చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎర్రి స్వామి, రామాంజనేయులు, నాగేంద్ర, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## కురుబలు రాజకీయంగా స్థిరపడాలి

**-ఈ నెల 18న కనకదాసు జయంతికి తరలిరండి**

**-రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కురుబల కులస్తులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే రాజకీయంగా స్థిరపడాలని పూర్వ కులస్తులకు కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె మల్లికార్జున పిలుపునిచ్చారు. ఈ నెల 18వ తేదీన శ్రీ కనకదాసు 537 జయంతి వేడుకలు అనంతపురం జిల్లా కేంద్రం కేటీఆర్ ఫంక్షన్ హాల్ నందు ప్రభుత్వ లాంచనాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున, జిల్లా అధ్యక్షులు ఈశ్వరయ్య తదితరులు మంగళవారం కనేకల్ మండల కేంద్రం నందు కరపత్రాలను విడుదల చేసి కురుబ కులస్తులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున మాట్లాడుతూ కురుబ కులస్తులు విద్యావంతులై విద్యా ఉద్యోగ వ్యాపారాలు చేస్తూ ఆర్థికంగా బలపడి చైతన్యవంతులై రాజకీయంగా ఎదగవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, వస్కేరి శివ, ఆలూరు చిక్కన్న, కవిత, నరసింహులు, తిప్పే స్వామి, మంజు, ఆదినారాయణ, మహేష్, నాగరాజు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు

**-యాడికి ఎంపీడీవో సమావేశ భవనంలో నిర్వహణ**

**-పాల్గొన్న పోలీస్ ఐసిడిఎస్ అధికారులు**



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం ఎంపీడీవో సమావేశ భవనము నందు మంగళవారం మహిళా న్యాయ జ్ఞాన సదస్సు అధికారుల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా రక్షణతో పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఇందులో 100, 108, 1930, 1906, 101, 104, 112, 181 మొదలగు ఫోన్ దయల్ చేయగానే వెంటనే దాని సంబంధించిన అధికారులు వెంటనే అమలు చేస్తారన్నారు. వీటిని అంగన్వాడి సిబ్బంది ప్రజలకు అవగాహన కలిగించాలని వారు తెలిపారు. అనంతరం ఈ సమావేశానికి వచ్చిన వారికి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గండికోట లక్ష్మణ్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీర్రాజు, సీఐ ఈరన్న, ఐసిడిఎస్ సిడిపిఓ సాజిదా బేగం, లాయర్లు శివరామకృష్ణ, కొండయ్య, గోపాల్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శంషాద్ బేగం, గండికోట లక్ష్మణ్, రాజు, రంగస్వామి, అంగన్వాడి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## అహుడ చైర్మన్ టిసి వరుణ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ 100 ఆటోలకు స్టిక్కర్లు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టి సి వరుణ్ కు అనంతపురం హిందూపురం డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) చైర్మన్ పదవి రావడం శుభ పరిణామం అని జనసేన నాయకులు ప్రసాద్ రాయల్, కుమ్మర మురళీకృష్ణ, విజయ్ రాయల్ అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించే అహుడ చైర్మన్ గా టి సి వరుణ్ సమర్థవంతంగా పనిచేస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు సూచనలతో జనసేన నాయకులు మొదటి డివిజన్ ఇంచార్జ్ ప్రసాద్ రాయల్, నగర కార్యదర్శి కుమ్మర మురళీకృష్ణ, రహమత్ నగర్ ఇన్చార్జ్ విజయ్ రాయల్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలుపుతూ.. స్వాగతం పలుకుతూ దాదాపు 100 ఆటోలకు పైగా స్టిక్కర్లను అంటించారు.

## ధనాపురం గ్రామంలో రెవెన్యూ గ్రామసభ



**పరిగి మేజర్ న్యూస్ :** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తుందని రైతులు వాటిని వినియోగించుకోవాలని తహసిల్దార్ హసీనా సుల్తానా అన్నారు. మంగళవారం ధనాపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు మాజీ ఎంపిటిసి రాజగోపాల్ అధ్యక్షతన జరిగిన రెవిన్యూ గ్రామ సభలో తహసిల్దార్ హసీనా సుల్తానా మాట్లాడారు. భూ సర్వేలో జరిగిన లోపాలు ఉన్నట్లయితే రైతులు దరఖాస్తులు చేసుకోవాలని వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ఈ గ్రామ సభలో వివిధ సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అందిస్తున్న సేవలను నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎప్పుడైనా గ్రామ సభలు నిర్వహించార అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి గ్రామంలోనూ రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవ మూర్తి శ్రీకాంత్ ఓబులేశప్ప మద్దిలేటి రామలింగప్ప గ్రామస్తులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెగుళ్లను ప్రారంభదశలో గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రైతులు సాగుచేసిన పంటలకు సోకే వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి వాటి నివారణకు మందులు పిచికారి చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయ, ఉద్యానశాఖ విస్తరణ అధికారులు మురళీకృష్ణ, రామాంజినేయులు తెలియజేశారు. మంగళవారం అనంతపురము రూరల్ మండలం అక్కంపల్లి,రాచానుపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతులు శంకరరెడ్డి, అక్కిరెడ్డి పొలములో పత్తి, చినీ పంటలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పత్తి, చినీ పంటలకు ఆశించిన పురుగులు, తెగుళ్ల నివారణ కోసం చేయాల్సిన క్రిమిసంహారక మందులు గురించి అధికారులు వివరించారు. మైక్రో ఇరిగేషన్ అధికారి హరిత మాట్లాడుతూ రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్స్ సబ్సిడీ గురించి వివరించారు. పలువురు రైతులు సబ్సిడి ద్వారా ట్రాక్టరు, పనిముట్లు ఇవ్వాలని కోరగా, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సహాయకులు శివశంకర్, రైతు సోదరులు,రఫీ, బ్రాహ్మయ్య, కదిరిరెడ్డి,రామమోహన్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, చెన్నారెడ్డి వేణుగోపాల్ రెడ్డి,తదితర రైతులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాల్లో వ్యవసాయాధికారుల తనిఖీలు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని ఆర్టీసి బస్టాండ్ సమీపం లోని ఉన్న పలు ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ ఏడిఏ ఏ. లక్ష్మనాయక్, అనంతపురము రూరల్ ఏవో జె.శశికళ మండల వ్యవసాయధికారి జె. శశికళ మంగళవారం తనిఖిలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు ఎరువుల దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్స్ పట్టికలో జి3లు,ఓ -ఫామ్స్ సక్రమంగా లేనందున రూ.30 లక్షల ఐదువేల 175 రూపాయలు విలువ చేసే రసాయనిక ఎరువులను విక్రయాలను నిలుపుదల చేసినట్లు ఏడిఏ లక్ష్మానాయక్ తెలిపారు. డీలర్లు రైతులకు సక్రమంగా బిల్లులు ఇవ్వాలని, స్టాక్ రిజిస్టార్స్ క్రమంగా నమోదు చేయాలని తెలిపారు. ఈపాస్ మెషిన్ లో స్టాక్స్, సేల్స్ నమోదు చేసుకోవాలని,నిబంధనల ప్రకారము సక్రమంగా వ్యాపారం చేసుకోవాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా గోవృషభ, తులసి దామోదర కళ్యాణం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గోమాత వృషభ రాజ కళ్యాణం తులసి దామోదర కళ్యాణం దేవరకొండ బాలాజీ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా 2వ రోడ్డు కొల్హాపూర్ మహాలక్ష్మి దేవాలయం, సద్గురు వలిస్వామి ఆశ్రమం లో నిర్వహించడం జరిగింది. సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయ సాయి కుమార్ మాట్లాడుతూ కార్తిక మాసం సుద్ధా ఏకాదశి గడియలలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొట్ట మొదటి సారిగా చతుర్మాష దీక్షలో భాగంగా గో వృషభ కళ్యాణన్ని కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయం వలి స్వామి ఆశ్రమం లో గోవు ను వృషభ రాజు ప్రత్యేకంగా అలంకరించి సాంప్రదాయ పద్ధతి లో తొలుత అభిషేకం నిర్వహించి అనంతరం గోవును పార్వతి దేవి గా, వృషభ రాజు ను పరమ శివుడిగా అలంకరించి శాస్త్రోక్తంగా కంకణ ధారణ, యోగ్నపవెత ధారణ, మాంగల్య ధారణ, అక్షతరోహనం,తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కార్తిక మాసం ద్వాదశి గడియలో తులసి దామోదర కల్యాణాన్ని తులసి వృక్షాన్ని లక్ష్మి దేవి గా అమలక వృక్షం ను శ్రీమహావిష్ణువు గా భావిస్తూ శాస్త్రోక్తంగా కళ్యాణం ను నిర్వహించారు. ఈ యొక్క కార్తిక మాసం శివకేశవులకు ప్రీతికరమైనదిగా అందువలన శివకేశువులకు కళ్యాణం నిర్వహించ మని ఆయన అన్నారు. శ్రీ కళ నృత్య నిలయం ప్రముఖ నాట్య చార్యులు , వారి



బృందం శివ కేశవుల మీద గానం చేసారు. అనంతరం అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులందరికీ నారాయణ సేవ నిర్వహించారని ఈ కార్యక్రమానికి సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాతృమూర్తి రుక్మిణి , విశ్రాంత న్యాయ మూర్తి సుబ్రమణ్య కుమార్, అది నారాయణ, తదితరులు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమం లో వలి స్వామి ఆశ్రమ కమిటి సభ్యులు చిట్టా శ్రీధర్, జయచంద్ర రెడ్డి,విజయ కుమార్, సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర, నారాయణ నాయక్,రాము, పద్మ లతా, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎంపికైన నాగల్లీరాజుకు సన్మానం



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నూతనంగా ఎంపికైన తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు నాగల్లీ రాజును హీరేహాళ్ మండల వ్యాప్తంగా అభిమానులు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని ఓబులాపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు బించే బసప్ప, మల్లికెత్తి తాయప్ప, నాయకులు నాగలి రాజుకు తన కార్యాలయంలో కలిసి ఘనంగా పూలమాలతో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పోలీసు సమస్యల పరిష్కారం లక్ష్యంగా దర్బార్ : ఎస్పీ



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ఏఆర్ సిబ్బంది సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా "దర్బార్" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. పోలీసు సంక్షేమంలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాలోని ఏ.ఆర్ సిబ్బంది సమస్యలను తొందర్లోనే పరిష్కరించే విధంగా చూస్తామని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి రత్న సూచించారు. మంగళవారం పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ దర్బార్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించినారు. ఈ దర్బార్ లో క్యాజువల్ లీవు, ట్రాన్ఫర్స్, టిఎలు, అలవెన్సులు, ఎఆర్, స్పెషల్ పార్టీ పోలీసుల బందోబస్తులు, జిపిఎఫ్ లోన్, మెడికల్ బిల్లులు, సినియార్టీ లిస్టు , ప్రమోషన్, బదిలీలు తదితర సమస్యల గురించి జిల్లా ఎస్పీ కి సిబ్బంది విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ వారి సమస్యలను విని, తన పరిధిలో ఉన్నసమస్యలను ఇక్కడే పరిష్కరిస్తానని, మేజర్ గా ఉన్న సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తానన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎఆర్ , స్పెషల్ పార్టీ పోలీసుల సాధక బాధలు తెలుసుకోవడానికే పోలీస్ దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేశామని, మరిన్ని సౌకర్యాల కోసం ప్రభుత్వం దృష్టికి ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. సిబ్బంది శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని, మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామాలు అలవరచుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎస్పీ సూచించారు. మీ సమస్యలన్నిటికి కమిటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చూద్దామ న్నారు. అలాగే వృత్తిపరంగా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం సిబ్బందికి ఎస్పీ చేతుల మీదుగా షూస్ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ పోలీస్ దర్బార్ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీని వాసులు, ఏ ఆర్ డి ఎస్ పి,విజయ్ కుమార్, ఏవో సుజాత, సూపర్డెంట్ సరస్వతి, ఆర్ఐలు వలి, మహేష్, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, ఆర్ఎస్ఐ లు ఏఆర్ సిబ్బంది, డిపిఒ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర కురుబ కార్పొరేషన్ సభ్యులుగా ఎన్నికైన బులుగుండ్ల శ్రీనివాసులు



**బుక్కపట్నం మేజర్ న్యూస్:** రాష్ట్ర కురుబ కార్పొరేషన్ సభ్యులుగా కొత్తచెరువు మండలం గోరంట్లపల్లి గ్రామానికి చెందిన బులుగుండ్ల శ్రీనివాసులు (గోరంట్లపల్లి శీన) ఎన్నికయ్యారు. మంగళవారం ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టిడిపి ప్రభుత్వం తనను కురుబ కార్పొరేషన్ సభ్యులుగా ఎన్నిక చేసినందుకు మొదటగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అలాగే పార్టీ కోసం తాను చేసిన సేవలను గుర్తించి తనకు ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎంపీ పార్థసారథి, పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి , శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డికి, , మరియు ఎన్నికకు సహకరించిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కురుబలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, ఎదగడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. భవిష్యత్తులో టిడిపి పార్టీ అభివృద్ధికి, కురుబలు అన్ని రంగాలలో ఎదగడానికి కృషి చేస్తానని తెలియజేశాడు

## 15న పారామెడికల్ కోర్సులకు కౌన్సెలింగ్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రైవేట్ పారా మెడికల్ కళాశాలలో ప్రభుత్వ పరిధిలో భర్తీ చేయనున్న సీట్లకు ఈనెల 15న కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి తెలిపారు. ఈనెల 15న ఉదయం 10:30 గంటలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పారామెడికల్ కోర్సులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలిపారు.

## మాణిక్యాల రావును కలిసిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాల రావును మంగళవారం ఆయన కార్యాలయంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి మాణిక్యాలరావుకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనతో నియోజకవర్గం లోని శింగనమల మండలం రాచేపల్లిలో ఉన్న లెదర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం గురించి చర్చించడం జరిగింది. గత కొన్నేళ్లుగా మూతపడ్డ ఈ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభిస్తే, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఈ సందర్భంగా వారికి వివరించారు. దీనికి మాణిక్యాల రావు సానుకూలంగా స్పందించారు. లేదర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం దిశగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## భూ సమస్యలు పరిష్కరించుకోండి: ఆర్డీవో సువర్ణ



**నల్లమాడ మేజర్ న్యూస్** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ సమస్యల పరిష్కారం కోసం ఈ గ్రామసభలు ముఖ్య ఉద్దేశమని పుట్టపర్తి రెవెన్యూ డివిజనల్ అధికారి సువర్ణ పేర్కొన్నారు మంగళవారం నల్లమాడ మండలంలో ఎర్రవంకపల్లి. వేల మద్ది పంచాయతీలలో నిర్వహించిన గ్రామ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నే ఆర్డీవో మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న చిన్న భూ సమస్యలు రైతులకు ఎన్నో ఎళ్లుగా ఉంటున్నాయని వాటి పరిష్కారానికి ప్రస్తుతం గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఈ గ్రామ సభలో వినతి పత్రాలు ఇచ్చుకొని వాటికి సంబంధించిన భూహక్కు పత్రాలను జత చేసి రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రంగనాయకులు కొండకింతండ. వేళ్ళ మద్ది ఎర్ర వంకపల్లి గ్రామాల సర్పంచులు బొజ్జ నాయక్ పార్వతి బాయ్. వీఆర్వో గంగన్న.సచివాలయ సిబ్బంది ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

## వాలీబాల్ పోటీల్లో మంగళకర విద్యార్థుల ప్రతిభ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ కోల్గేట్ గ్రూప్ సి వాలీబాల్ పోటీలలో మంగళకర డిగ్రీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈనెల 8 9 10 తేదీలలో గుంతకల్లు ఎస్ ఎస్ జి ఎస్ కళాశాలలో జరిగిన గ్రూప్ సి ఫుట్బాల్ పోటీలలో మంగళకర జట్టు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా మంగళకర విద్యాసంస్థల కరస్పాండెంట్ సురేష్ కుమార్, ఏ ఓ జయచంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ రమేష్ బాబు, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు. త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో పాల్గొననున్నారు.

## 15న శ్రీ బాలాజీ ఎంబీఏ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : అనంతపురం రుద్రంపేట శ్రీ బాలాజీ పీజీ కళాశాలలో ఈనెల 15వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు తెలిపారు. శాగిలిటి అనే బహుళ జాతీయ కంపెనీ కళాశాలకు రానున్నట్లు పేర్కొన్నారు. సాధారణ డిగ్రీ ఎంబీఏ కోర్స్ చదువుతున్న పూర్తి చేసిన వారు అర్హులని, రాత పరీక్షతోపాటు బృంద చర్చలు ప్రత్యేక మౌఖిక ఇంటర్వ్యూ నిర్వహించబడుతుందన్నారు. ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు బెంగళూరు కేంద్రంగా పని చేయాల్సి ఉంటుందని తెలిపారు.

## మల్లింపు చిన్న కాల్వ పనులకు భూమిపూజ



కదిరి మేజర్ న్యూస్ : రైతులకు ప్రయోజనకరంగా ఉండేందుకు వ్యవసాయ పనులకు నీటిని మళ్లించి వాటి ద్వారా పంటలు సాగు చేసుకోవడానికి మల్లింపు చిన్న కాలువలను ఏర్పాటు చేయడానికి రెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ భానుజా ఆధ్వర్యంలో మంగళవారం. పనులు. ప్రారంభించి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కదిరి.ఎంపీడీ ఓ పోలప్ప హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జలవనరుల శాఖ హంద్రీనీవా సుజల స్రవంతి జలాశయం కదిరి మండలం కె.బ్రాహ్మణపల్లి పంచాయతి దిగువ చెర్లోపల్లి వద్ద నిర్మించడం జరిగిందని రాయల సీమ వాటర్ ప్రాజెక్ట్ ప్రోగ్రాం బాగంగా పూడిక తీసే పనులు ప్రారంభించామన్నారు.ఎంపీడీఓ పోలప్ మాట్లాడుతూ గ్రామస్తులు దిగువపల్లి గ్రామస్తులకు ఈ పని చాల ఉపయెగ కరంగా ఉందన్నారు పభుత్య పరంగా అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమములో వేణుగోపాల్ రెడ్డి రైతులతో పాటు రెడ్స్ సిబంది ఎల్లప్ప రవీంద్ర రమ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాలవకు క్యాబినెట్ హోదా కల్పించాలి

### – చెర్లోపల్లి ఎంపీటీసీ సభ్యుడు మొండి మల్లికార్జున



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రభుత్వ విప్ గా ఆయనను నియమించింది. ఈ నేపథ్యంలో విప్ తో పాటు క్యాబినెట్ ర్యాంక్ వసతి కల్పించాలని హీరేహాళ్ మండల టిడిపి సీనియర్ నాయకుడు , చెర్లోపల్లి ఎంపీటీసీ సభ్యుడు మొండి మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మొండి మల్లికార్జున మాట్లాడుతూ రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు నిరంతర శ్రమ యోధుడని, ఇటువంటి వ్యక్తికి విప్ గా సరిపెట్టడం సరికాదని, ఆయన తప్పు పట్టారు. క్యాబినెట్ ర్యాంక్ ను ఎమ్మెల్యేకు విప్ తో పాటు కల్పించాలని లేనిపక్షంలో తన రాజీనామాకు సిద్ధమని ఆయన స్పష్టం చేశారు.

# నల్లబెల్లం వర్తకులపై కేసులు నమోదు చేయండి

### – ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య



**పుట్టపర్తి , మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో నాటు సారా తయారీ, అమ్మకాలను పూర్తిగా అరికట్టాలని, నాటు సారా తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం వర్తకులపై కేసులు నమోదు చేయాలని ఎక్సైజ్ శాఖ ఉమ్మడి అనంతపురం జిల్లా డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య పేర్కొన్నారు. మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రోహిబిషన్ -ఎక్సైజ్ శాఖ అధికారులతో ఏర్పాటుచేసిన క్రైమ్ రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాటు సారా కోసం నల్ల బెల్లం తయారు చేసే వర్తకులపై కేసులు నమోదు చేయాలని, నాటు సారా కి సంబంధించిన ఏబిసి గ్రామాలను గుర్తించి యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని ఎన్ఫోర్స్మెంట్, ఈఎస్టిఎఫ్ టీం లతో కలిసి జాయింట్ రైట్స్ చేపట్టాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాలకు సంబంధించిన మద్యం రవాణా మార్గాలను గుర్తించి అరికట్టుటకు చెక్పోస్టులను ఏర్పాటు చేసుకోవాలని, ఈఎంపీపీ టీలు నిరంతరం తనిఖీలు చేపట్టాలన్నారు. అనధికార మద్యం అవుట్లెట్లను పూర్తిగా నిర్మూలించాలని, అటువంటి షాపులకు మద్యం సరఫరా చేసే దుకాణాలను లింకప్ చేయాలన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో నెల రోజుల వ్యవధిలో నాటు సారా కు సంబంధించి 39 కేసులు నమోదు చేసి 14 మందిని అరెస్టు చేయడం జరిగిందని, 95 లీటర్ల నాటు సారా తో పాటు 6530 కేజీల బెల్లం ఊటను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ఒక వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న వారిపై 208 కేసులు నమోదు చేయడం జరిగిందని, 211 మంది అరెస్ట్ చేసి వారి నుంచి 1496 లీటర్ల మద్యలో స్వాధీనం చేసుకోవడం జరిగిందని, 11 లీటర్ల బీరుతోపాటు 31 వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న వారిపై 104 కేసులు నమోదు చేసి 107 మందిని అరెస్టు చేసి 309 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. సమావేశంలో ఉమ్మడి అనంతరం జిల్లా ఏసి మునిస్వామి, శ్రీ సత్యసాయి జిల్లా డిపి ఈవో గోపాల్ నాయక్, అనంతపురం ఎన్ఫోర్స్మెంట్ అధికారి శ్రీరామ్, శ్రీ సత్య సాయి జిల్లా ఏ ఈ ఎస్ నరసింహులు తోపాటు ఎనిమిది స్టేషన్లకు చెందిన ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, చెక్ పోస్ట్, బిఎం పిపి, ఈఎస్టిఎఫ్ లతోపాటు ప్రొహిబిషన్ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక విధ్వంసం నుంచి కోలుకునే దిశగా బడ్జెట్ ఉంది

### – సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇచ్చారు – బడ్జెట్ పై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పందన



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఐదేళ్ల పాటు జరిగిన ఆర్థిక విధ్వంసం నుంచి కోలుకునే దిశగా కూటమి ప్రభుత్వంలోని తొలి బడ్జెట్ అడుగులు వేసినట్టు ఉందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఓవైపు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూనే అభివృద్ధికి కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చారని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విడుదల చేసిన బడ్జెట్ మీద దగ్గుపాటి తన అభిప్రాయాన్ని ఒ?క ప్రకటన ద్వారా విడుదల చేశారు. వాస్తవంగా గత ఐదేళ్లలో జరిగిన తప్పిదాలను సరిచేస్తూ.. ఇప్పుడు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడం అంటే సులవైంది కాదన్నారు. అనేక సవాళ్లు, ఆటుపోట్ల మధ్య ప్రయాణం సాగించాల్సిన సమయంలో బడ్జెట్ కూర్పు చాలా అద్భుతంగా ఉందన్నారు. 2.94లక్షల కోట్లతో ఏ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇవ్వాలన్నది ప్రాధాన్యత ప్రకారం సమతూకం వేసినట్టుగా ఉందన్నారు. ఓవైపు అమరావతి రాజధాని.. ఇంకో వైపు పోలవరం లాంటి కీలమైన ప్రాజెక్టులు నిర్మిస్తూనే.. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాల్ని అమలు చేస్తున్నామని.. అలాగే ఇప్పుడు అమ్మకు వందనంతో పాటు ఇతర పథకాలకు నిధుల కేటాయింపు జరిగిందన్నారు. ఇందులో మరీ ముఖ్యంగా కరవు బారిన పడిన అనంతపురం జిల్లాకు గతంలో ఎప్పుడూ లేని విధంగా కేటాయింపులు చేశారన్నారు. ఒక్క పట్టణాభివృద్ధికే రూ.16,705 కోట్లు కేటాయించారని.. దీని వలన అనంతపురం నగరం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా బడ్జెట్ రూపొందించారని.. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామాల అభివృద్ధిపై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి...

### – ఎంపీడీవో యోగానంద రెడ్డి



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో యోగానంద రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని అన్ని శాఖల అధికారులకు, మొదటి రోజుగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా అన్ని కార్యక్రమాలను ప్రజలకు సానుకూలంగా ఉండేలా ఆయా గ్రామాలలో పర్యటించి చేయాల్సిన అభివృద్ధి పనులను, చేసిన అభివృద్ధిలో పనులను ఎప్పటికప్పుడు తెలియపరచాలని ఆయా శాఖ అధికారులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలు మానుకోండి

### – డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి

పామిడి మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న సమయంలో అందరి కోసం పని చేస్తున్నటువంటి వైద్య సిబ్బందిని కొంతమంది లేనిపోని ఆరోపణలు చేసి బ్రష్టు పట్టిస్తున్నారని, బయట డాక్టర్లకు డబ్బులు ఇచ్చి కూడా గంటల తరబడి క్యూలో నిలబడతారని, ఇక్కడ మాత్రం ఒక్క పది నిమిషాలు సమయం అలస్యం మైతే అనామకలు కలెక్టర్లకు ఫిర్యాదులు చేస్తున్నారు. గతంలో పనిచేసిన వారు ఏ మాత్రం మెరుగైన వైద్యం చేయకుండా వారి దగ్గర లాలూచీపడి కొంతమంది పామిడి పట్టణ ప్రజలు గాలికి వదిలేసేవారు ఇప్పుడు మెరుగైన వైద్యం చేస్తుంటే ఇలాంటి వారిపై ఆరోపణలు చేస్తే ఎలా అన్నారు తగిన సాక్షాలతో వస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని లేనిఎడల అటువంటి అగతాయిపై కేసులు పెట్టవలసి వస్తుందని విధులకు ఆటంకాలు కల్పిస్తూ వైద్యులకు మనస్సాంతి లేకుండా చేయడం మంచిదికాదని డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి తెలిపారు.ఈకార్యక్రమంలో వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.



# పొక్సో కేసులో నిందితుడికి జీవితకాల జైలుశిక్ష

**-బాధితురాలకి రూ.10లక్షలు నష్టపరిహారం**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మైనర్ బాలిక పై లైంగిక దాడికి పాల్పడిన నిందుతుడికి ఫోక్సో కేసులో జీవిత కాలం శిక్ష తో పాటు వెయ్యి రూపాయల జరిమానాను పొక్సో న్యాయమూర్తి రాజ్యలక్ష్మి తీర్పు వెల్లడించారు. దీనితో పాటు బాధితురాలికి రూ.10లక్షలు చెలించాలని తీర్పుని ఇవ్వడం జరిగింది. వివరాలు లోనికి వెళితే గోరంట్ల మండల పరిధిలోని నార్సింపల్లి గ్రామానికి చెందిన గొల్ల ఆదినారాయణ గ్రామంలో 2020వ నావంబర్ 18వ తేదీ మధ్యాహ్నం 12 గంటల సమయంలో తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్లి ఉండగా బాలిక (వయస్సు 5సంవత్సరాలు) వారి ఇంటి వద్ద ఆడుకొనుచుండగా పై తెలిపిన ముద్దాయి, బాలికకు మాయమాటలు చెప్పి తన ఇంటిలోని పిలుచుకుని పోయి మానభంగం చేసినాడని, బాలిక తల్లి ఫిర్యాదు మేరకు గోరంట్ల సీఐ జే.జయా నాయక్ కేసు నమోదు చేసి అనంతరం అప్పటి అనంతపురం దిశ మహిళ డీఎస్పీ.శ్రీనివాసులు, (ప్రస్తుత సత్యసాయి జిల్లా అడిషనల్ ఎస్పీ) కేసును దర్యాప్తు చేసి, దర్యాప్తు అనంతరం, ఫోక్సో కోర్టులో ఛార్జ్ షీట్ దాకాలు చేశారు. ఈ కేసు లో జడ్జి రాజ్యలక్ష్మి), 10మంది సాక్షులను విచారించి నేరం రుజువైనందున 12.11.24 తేదీన ముద్దాయికు జీవిత ఖైదు జైలు శిక్ష రూ.1000ల జరిమానా విధించారు. బాధితురాలకు 10లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని జడ్జి ఆదేశించారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసు వారి తరఫున ఈ కేసు ను స్పెషల్ పిపి ఈశ్వరమ్మ ప్రాసిక్యూషన్ తరపున వాదించారు, జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ ఆదేశాల మేరకు గోరంట్ల సీఐ బోయ శేఖర్ పర్యవేక్షణలో కోర్టు లైజర్ ఆఫీసర్ ఏఎస్ఐ శ్రీనివాసులు, కోర్టు హెడ్ కానిస్టేబుల్ 1176 వి వి.నాయక్, కోర్టు కానిస్టేబుల్ 43 సుధాకర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి,లు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరచి, నిందితుడికి శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేసినా ఇతర అధికారులను జిల్లా ఎస్పీ రత్న ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలంలోని చోలేమర్రిలోని గొబ్బరంపల్లి గ్రామంలో పెనుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు కె. స్వయంప్రభ, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త కె. రామసుబ్బయ్య రైతు సేవా కేంద్రం సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం మరియు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా సమాచారం కోరినప్పుడు 30రోజులలోగా అడిగిన సమాచారాన్ని అందజేయాలని, అధికార యంత్రాంగం, పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడానికి ఈ చట్టం రూపొందించబడిందని అధికార యంత్రాంగాలు అదుపులో ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు పౌరులకు ఉన్న హక్కును చట్ట బద్ధం చేయడం కొరకు కేంద్ర సమాచార కమిషన్ రాష్ట్ర సమాచార కమిషన్ దీనిని నెలకొల్పడం జరిగింది. అలాగే ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త కె రామసుబ్బయ్య మాట్లాడుతూ



మొక్కజొన్న, కంది, వరి పప్పుశనగలో పాటించాల్సిన ఎరువుల యాజమాన్యం మరియు పురుగులు, తెగుళ్ల యాజమాన్య పద్ధతులు గురించి వివరించడం జరిగింది. అలాగే ఆముదం పంటను సందర్శించి ఆముదం పంటలో వాడాల్సిన ఎరువుల యాజమాన్యం మరియు పొగాకు లద్దె పురుగు నివారణకు క్వినాల్ఫాస్ 2ఎంఎల్ లీటరు నీటికి పిచికారి చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నివేదిత, రైతు సేవా కేంద్రం సిబ్బంది దివ్యభారతి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వినికిడి సమస్యలేని ఆంధ్రప్రదేశ్‌గా తీసుకొస్తాం

**ధర్మవరం మేజర్ న్యూస్:** వినికిడి సమస్య లేని ఆంధ్రప్రదేశ్గా కొనసాగించాలని ఆరోగ్య శాఖామంత్రి ఎన్డీఏ కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్జీవోహంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ.. సెల్వియా సల్మాన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మెడికల్ ఆఫీసర్లకు, సూపర్వైజర్లకు ,ఆశా కార్యకర్తలకు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి పట్టణము గ్రామాలలో వినికిడి లేని వారిపై సర్వే చేసి నివేదికను తయారు చేయాలని తెలిపారు. ఈనెల 25వ తేదీ పోతుకుంట రోడ్డు నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో వినికిడి లోపం ఉన్నవారికి స్క్రీనింగ్ చేసి ఉచితంగా వినికిడి మిషను ఇవ్వబడునని తెలిపారు. అనంతరం మంత్రి ఎన్డీఏ కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో వినికిడి లోపం ఉన్న వారిని సర్వేలో గుర్తించి అందరికీ న్యాయం జరిగేటట్లు అధికారులు చూడాల్సిన బాధ్యత ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయంతో పని చేసినప్పుడే కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లతోపాటు బిఎల్టిఓ డాక్టర్ తిప్పయ్య నాయక్, ఆప్తాలిమిక్ ఆఫీసర్, సిహెచ్వోలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఏపీ బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీని స్థానిక సాయిబాబా ఆలయంలో సమావేశం అనంతరం కమిటీని ఎంపిక చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షులు నామాల శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కమిటీ అధ్యక్షుడిగా బండి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా గోకుల రవి, కార్యదర్శిగా జంగమన్న,సహాయ కార్యదర్శిగా బెల్లం తిరుపాలు, కోశాధికారిగా కొండయ్య, కమిటీ సభ్యులు కలిసి నూతన డైరెక్టర్ గా బీసీ మల్లన్న, గిరక నాగేంద్ర, జింక ఈశ్వరయ్య, నాగరాజు, ఎర్రగుంట నాగేంద్ర, తాడిమర్రి ఆదినారాయణ లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కేశగాల్ల శ్రీనివాసులు కూడా పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలో మార్కెట్ యార్డ్ వద్దగల విద్యుత్ సబ్ స్టేషన్లో అత్యవసర మరమత్తులకు విద్యుత్సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మంగళవారం ట్రాన్స్ కో ఏఈ కొండారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయ8గంటల నుంచి మద్యాహ్నం 11 గంటల వరకు సబ్స్టేషన్ పరిధిలోని శాంతినగర్, మున్సిపల్ కార్యాలయం, కదిరిగేటు, చంద్రబాబునగర్, శివానగర్, కేశవనగర్, చిన్నూరు, గొట్లూరు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# టిడిపి వర్క్ షాప్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే



**రామగిరి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశ మందిరంలో, అసెంబ్లీలో స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అధ్యక్షతన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు , మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలసి రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ పాల్గొన్నారు

# జాతీయస్థాయి హాకీ పోటీలకు కుంటిమద్ది విద్యార్థి ఎంపిక



**రామగిరి మేజర్ న్యూస్:** జాతీయస్థాయి హాకీ పోటీలకు కుంటిమద్ది ఉన్నత పాఠశాలకు చెందిన జి సాత్విక్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత పద్మనాభులు, పిడి నగేష్ బాబు తెలిపారు. వారు మాట్లాడుతూ ఈనెల 8, 9, 10 తేదీలలో అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ హాకీ పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు .డిసెంబర్ నెలలో నిర్వహించే జాతీయ స్థాయి హాకీ పోటీలు మధ్యప్రదేశ్లో జరిగే పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు. ఒక ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థి జాతీయస్థాయి పోటీలలో పాల్గొనడం చాలా ఆనందదాయకమని, పాఠశాల సిబ్బంది గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం మరియు చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు సవితమ్మ ఆదేశాల మేరకు పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండల కేంద్రంలో 04వ వార్డు సంత మార్కెట్ ఏరియాలో జిల్లా మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు స్టోర్ డీలర్ షేక్ అజ్మతుల్లా వారి ఆధ్వర్యంలో మండల కన్వీనర్ సోమశేఖర్, జిల్లా కార్యదర్శి బీరేవేణు రాయల్, టౌన్ కన్వీనర్ కుక్కలు రఘునాథ్ రెడ్డి, జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్ అందరి పర్యవేక్షణలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.సోమశేఖర్ (మండల కన్వీనర్), బీరేవేణు రాయల్ (జిల్లా కార్యదర్శి), షేక్ అజ్మతుల్లా (జిల్లా మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు స్టోర్ డీలర్) గిరిధర్ గౌడ్ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, టౌన్ కన్వీనర్ కక్కలు రఘునాథ్ రెడ్డి, మామిడికాయల హరిప్రసాద్, బోయ నాగమణి, వాల్మీకి సోమశేఖర్, ఉస్మాన్, రఫీ, అన్వర్, సైఫుల్లా, బాబావలి, జాఫర్ వలీ, ముని కుమార్, షబ్బీర్ తదీతరులు పాల్గొన్నారు.



# రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యకు పరిష్కారం చూపండి

**-మున్సిపల్ అధికారులు ఆదేశించిన మంత్రి సత్య కుమార్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం మేజర్ న్యూస్: కొత్తపేట రైల్వే అండర్ బ్రిడ్జి శాశ్వత పరిష్కార దిశగా పనులను ప్రారంభించాలని ధర్మవరం శాసనసభ్యులు మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ రైల్వే, మున్సిపల్ అధికారులకు ఆదేశించినట్లు ఎన్డీఏ కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా కొత్తపేట రైల్వే అండర్ బ్రిడ్జి శాశ్వత పరిష్కార దిశగా వాటర్ ప్రాబ్లెమ్ ఉండగా దానిని శాశ్వత పరిష్కారం కోసం రైల్వే మరియు మున్సిపల్ అధికారులతో చర్చించి అండర్ బ్రిడ్జిని పరిశీలించి శాశ్వత పరిష్కారం దిశగా పనులు ప్రారంభిం చాలని అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఎన్ డి ఏ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్ ,మాధవరెడ్డి,బిల్లే శ్రీనివాసులు,రైల్వే మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# మద్యం తాగి అల్లర్లు చేస్తే ఉపేక్షించం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వాల్మీకి సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, కొత్తపల్లి క్రాస్, గల మద్యం షాపులలో మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే ఉపేక్షించం అంటూ రమేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం మద్యం షాపును ఎస్ఐ రమేష్ బాబు తన బృందంతో కలిసి తనిఖీలలో భాగంగా మద్యం ఎంత అమ్ముతున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని షాపు మేనేజర్ తో అడిగి తెలుసుకున్నారు. మద్యం అధిక రేట్లకు అమ్మకూడదని షాపు యజమానులకు సూచించారు. అదేవిధంగా మద్యం తాగి పడుకున్న వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టితే సహించేది లేదన్నారు. దేవాలయాలు పాఠశాలలు వంటి ప్రదేశాలలో అందుకు సమీపంలో గాని మద్యం తాగితే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ ముందు బాబులకు హెచ్చరికలు జారీ చేశారు. ఆయన వెంట పోలీసులు జగన్ నాయక్, చంద్ర ఉన్నారు.

## పలు సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీఓను నిలదీసిన కందికుంట నారాయణమ్మ కాలనీవాసులు..



**కదిరి మేజర్ న్యూస్ :** కదిరి మండలం ముత్యాల చెరువు గ్రామ పంచాయతీలోని కందికుంట నారాయణమ్మ కాలనీ వాసులు పలు సమస్యలు పరిష్కరించాలని. ఎంపీడీఓ. పోలప్పను మంగళవారం.నిలదీశారు. నీటి సమస్య, పారిశుద్ధ్య సమస్య రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు చెట్లు తొలగించాలని పలు సమస్యలు. పరిష్కరించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎంపిడిఓ పోలప్ప స్పందించి పంచాయతీ కార్యదర్శులు శివ శంకర్ , మునాఫ్ కేదార్ నాథ్ లతో కలిసి కందికుంట నారాయణమ్మ కాలనీని సందర్శించి సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కాలనీవాసులతో ఎంపిడిఓ పోలప్ప మాట్లాడుతూ కందికుంట నారాయణమ్మ కాలనీవాసుల సమస్యలను గుర్తించడం జరిగిందని తాగునీరు సిమెంట్ రోడ్లు ఏర్పాటు రోడ్లకు ఇరువైపుల చెట్లు తొలగింపు వీధి లైట్లు ఏర్పాటుపై వెంటనే చర్యలు చేపట్టి వాటి పరిష్కారానికి చొరవ చూపుతానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు .

## కేజీబీవీ ఉపాధ్యాయులకు వెంటనే మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలి – ఏపీటీఎఫ్



**ఎన్ పి కుంట, మేజర్ న్యూస్ :** ఏపీటీఎఫ్ ఎన్.పి.కుంట మండల శాఖ ఆధ్వర్యంలో మండలం లోని మండల పరిషత్, జిల్లా పరిషత్, కేజీబీవీ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయ,విద్యారంగ సమ స్యలను సేకరించి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడ మైనది. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్ ప్రసంగిస్తూ కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వెంటనే మినిమం టైమ్ స్కేల్ (ఎమ్ టి యస్) ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేజీబీవీ పాఠశాలలకు వార్డెన్ పోస్టును మంజూరు చేయాలని, అన్ని మేనేజ్మెంట్ లలోని ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ ఇవ్వాలని,పీఆర్సీ కమీషన్ ను నియమించి ఐఆర్ ను వెంటనే ప్రకటించాలని , పాఠశాలాల్లో తెలుగు మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి రాజశేఖర్ సీనియర్ నాయకులు , రమణారెడ్డి,మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆనంద్, బాబావలి . కేజీబీవీ ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు

## 40 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తన కాయలు పంపిణీ

ఎన్ పి కుంట: మేజర్ న్యూస్ : 40 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 2024 రబీ సీజన్ కు మండలానికి మొత్తం 900 కింటాలు వేరుశనగ కాయలు మంజూరు కావడం జరిగింది. ఇందులో కె6 800 క్వింటాళ్లు కె-1812( లేపాక్షి ) 50 క్వింటాళ్లు మరియు కె- 1694 50 క్వింటాల్లో మంజూరు కావడం జరిగింది. కె-6 , కె-1694 రకం 1 బ్యాగుల పూర్తి ధర 2880-00, సబ్సిడీ ధర 1152/- రైతు కట్టవలసినది 1728/- కె- లేపాక్షి రకం 1 ఒక బ్యాగు పూర్తి ధర 2550/- సబ్సిడీ ధర 1020/- రైతు కట్టవలసినది 1530/- కేవలం బోరు, బోరు బావుల కింద సాగు చేసే రైతులకు మాత్రమే ఇవ్వబడుతుంది. రైతుకు విస్తీర్ణం బట్టి 0-50 సెంట్ల లోపు ఒక బ్యాగు 0-51-1.00 ఎకరాలోపు రెండు బ్యాగులు 1.01 ఎకరాల పైనున్న వారికి గరిష్టంగా మూడు బ్యాగులు ఇవ్వడం జరుగుతుంది. కావలసిన రైతులు పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ కరెంట్ బిల్లు తప్పనిసరి వేరుశనగ కాయలు కావాల్సిన రైతులు మీకు సంబంధించిన రైతు సేవ కేంద్రంలో సంప్రదించగలరు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు శని వారం విత్తన పంపిణీ చేయ డం జరుగుతుంది. నంబలపూలి కుంట-1మరియు ధనియన్ చెరువు రైతు సేవ కేంద్రాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



# మండలంలో సమస్యలు పరిష్కరించాలని ఆర్డీవోకు వినతి

**నల్లమాడ మేజర్ న్యూస్** మండలంలో పలు సమస్యలను పరిష్కరించాలని మంగళవారం నల్ల మాడ మండలంలో నిర్వహిస్తున్న గ్రామ సభలలో పాల్గొనడానికి. నల్లమడ తా హసిల్దార్ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా.పుట్టపర్తి రెవెన్యూ డివిజనల్ అధికారిని సువర్ణ కు నల్లమాడ మండలం సిపిఎం నాయకులు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు ఆపార్ ఐడిని ఇచ్చేందుకు జనన ధ్రువీకరణ పత్రాలను ఇవ్వాలని సూచించడం ద్వారా ఆ ధృవపత్రాలలో తప్పులను సవరించుకునేందుకు మీ సేవ. తపాలా కార్యాలయాలవద్దకు వెళ్లి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కొన్నిచోట్ల వీటి పేరుతో అమాయక ప్రజల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసుకుంటున్నారని వీటి పైన చర్యలు చేపట్టి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా కరువు మండలాల జాబితాలో నల్లమాడ మండలం లేకపోవడం చేత ఈ ప్రాంత రైతులు కరువు బారిన పడ్డారని అందుకోసం వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని. కొన్ని పంచాయతీలు ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్నారని మరి కొన్ని గ్రామాలలో ఉపాధి పనులు చేపట్టలేదని వీటిపై విచారణ నిర్వహించి. వెంటనే అన్ని గ్రామాల్లో



ఉపాధి పనులుకల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వీటి పైన ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్డీవోకు విన్నవించారు. వీటన్నిటి పైన వెంటనే విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని ఆర్డీవో సువర్ణ తహసిల్దార్ రంగనాయకులకు ఆదేశించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం. రైతు సంఘం నాయకులు పలువురురైతులు పాల్గొన్నారు.

## గౌడనహల్లిలో ప్రజలకు అందుబాటులో లేని సచివాలయం ఉద్యోగులు




మడకశిర, మేజర్ న్యూస్: ప్రజలకు నిరంతరం సేవలం దించాల్సిన సచివాలయ వ్యవస్థ అస్త వ్యస్తంగా తయారయ్యి సమయానికి విధులకు హాజరుకాని ఉద్యోగులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని గౌడనహల్లి గ్రామంలో ఉన్న సచివాలయంలో మంగళవారం ఉద్యోగులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రజలు వివిధ పనులపై సచివాలయానికి వస్తున్నప్పటికీ ఉద్యోగులు అందుబాటులో లేకపోవడంతో అసహనంతో వెనక్కి వెళ్ళిపోతున్నారు. ప్రజలకు సేవలు అందించాల్సిన ఉద్యోగులు సమయానికి రాక అటు విధులకు కూడా అప్పుడప్పుడు వచ్చి పోతున్నారని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం జీతం ఇచ్చి ఉద్యోగులను సచివాలయాలకు నియమించినప్పటికీ ఉద్యోగులు మాత్రం విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించడం సరి కాదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, ప్రజలకు ఉద్యోగులు అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు చేపట్టాలని స్థానిక గ్రామ ప్రజలు అధికారులను కోరారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి సమన్వయంతో పని చేద్దాం!

**– శిక్షణ తరగతులలో ఎంపీడీవో మునెప్ప పిలుపు**



అమడగూరు, మేజర్ న్యూస్, గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని ఎంపీడీవో మునెప్ప పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీ వో కార్యాలయంలో గ్రామపంచాయతీ అభివృద్ధి 2025,26 ప్రణాళికలు తయారు చేయడానికి రెండు రోజులపా టు మండల స్థాయి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మొదటి రోజు మండల స్థాధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎంపీడీవో మునెప్ప మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికలను రూపొందించిందని ప్రభుత్వం అనుకున్న లక్ష్యాన్ని మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని, గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రతినిధుల సహకారంతో ముందుకు వెళ్తే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం గ్రామపంచా యతీలో చేపట్టబోయే అభివృద్ధి పనులను ఇప్పటి నుంచే అన్ని శాఖల అధికారులు గట్టిగా కృషి చేసి అభివృద్ధికి సహకరిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి నసీమ, వైద్యాధికారిణి మోనా, ఎంఈఓ జిలాన్ భాష, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి గీతాలాపనకు ఆహ్వానం



ఓడిచెరువు మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి దేవస్థానంలో ఈనెల 22వతేదీ తమిళనాడుకు చెందిన స్వామి భక్తుడు లక్ష్మీ లక్ష్మణ్ రాసి స్వయంగా ఆలపించిన గీతం ఆవిష్కరణ సందర్భంగా మంగళవారం ఎస్ఐ మల్లికార్జునరెడ్డికి ఆహ్వానం పత్రిక అందజేశారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన లక్ష్మీ లక్ష్మణ్ గత రెండేళ్ల క్రితం ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి దేవస్థానంలో మాలధారణ దీక్ష చేసి శబరిమల అయ్యప్పస్వామి దర్శనం అనంతరం తమిళ పరిశ్రమలో రచయితగా అవకాశం వచ్చిందని, స్వామివారిపై భక్తిశ్రద్ధలతో తమిళంలో రచించిన తెలుగు లో తొలిసారిగా పాడిన పాట ఈనెల 22వతేదీ స్వామివారి సన్నిధిలో ప్రారంభించనున్నట్లు పేర్కొంటూ.... ఎస్ఐ మల్లికార్జునరెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానం పలికుతూ ఆహ్వాన పత్రిక అందజేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ సంకల్పకులు దప్పు నరేష, బ్యాంక్ శీను, ఫోటో స్టూడియో లక్ష్మీపతి, వాసు పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ ముఫ్త్ యోజన పథకం ఒప్పంద పత్రం అందజేత

**కదిరి మేజర్ న్యూస్:** పీఎం సూర్య ఘర్ ముఫ్త యోజన పథకం లో భాగంగా కదిరి పట్టణంలో రెడ్డి కుమార్ రెడ్డి మూడు కిలోవాట్స్ సోలార్ పవర్ అమర్చుకోవడం జరిగింది ఇందులో భాగం గా ఏఈ చెన్నకేశవులు.లిఖిత్ సోలార్ ప్యానెల్స్ పరిశీలన చేయడం జరిగింది ఈ సందర్భంగానే ప్యానల్ కు నెట్ మీటర్ బిగించడం జరిగింది,సోలార్ వినియోగదారుడు రెడ్డి కుమార్ రెడ్డి కి అంగీకార పత్రం అందచేయడం జరిగినది,పట్టణ ఏఈ మాట్లాడుతూ సోలార్ పవర్ వాడకం వలన విద్యుత్ చార్జెస్ 90 శాతం తగిపోతాయి అని అలాగే 78000/- సబ్సిడీ వస్తుంది అని దినిని పట్టణ ప్రజలు ఉపయోగించు కోవాలని కోరారు అదేవిధంగామిగులు విద్యుత్ ప్రభుత్వానికి అమ్మి ఆదాయం పొందవచ్చు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ చెన్నక్రిష్ణ ,లిఖిత్ కుమార్,లైన్ మన్ ప్రభాకర్,సోలార్ ప్రతినిధులు ఎల్ ఎస్ అల్లా బకాష్.షాబాజ్ ఖాన్తదితరులు ఉన్నారు.



# జిల్లాలో సిఎస్ఆర్ పనులు పటిష్టంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పరిశ్రమల యజమాన్యాలు ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టే క్రమంలో సిఎస్ఆర్ నిధులను ఖర్చు చేసి సమాజం పై మెరుగైన ప్రభావం చూపించాలని జిల్లా కలెక్టర్ టీఎస్. చేతన్ కోరారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులతో సిఎస్ ఆర్ నిధుల వినియోగం, ఇప్పటివరకు పూర్తి కాబడిన పనుల వివరాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సిఎస్ఆర్ నిధుల వినియోగంపై ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సి ఎస్ ఆర్ వినియోగానికి సంబంధించిన వివరాలు అన్నీ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. ప్రస్తుతం చేపడుతున్న పనులకు అనుగుణంగా కొత్త తరహా కార్యకలాపాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సిఎస్ఆర్ నిధులను జిల్లాలోని స్థానిక ప్రాంతాలలో వినియోగించడానికి జిల్లా కలెక్టర్ ద్వారా ముందస్తు అనుమతి కచ్చితంగా తీసుకోవాలన్నారు. సిఎస్ఆర్ పనులలో కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను విధిగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల మరమ్మత్తులు, ఆరోగ్య సంరక్షణ కార్యకలాపాలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో సిఎస్ఆర్ పనులు పటిష్టంగా అమలు చేయాలి, పనుల కొరకు కంపెనీలు మరియు కలెక్టర్ నుండి జాయింట్ ఖాతాలో మొత్తాన్ని జమ చేయాలని ఆ తర్వాత పనులను అప్పగించి అమలు చేయాలన్నారు.జిల్లా ప్రణాళిక అధికారి సిఎస్ఆర్ పనులకు కన్వీనర్గా వ్యవహరించడం జరుగుతుందని, కంపెనీలకు , మీకు ఎలాంటి సందేహాలు ఉన్న సిపిఓ ను సంప్రదించాలని తెలిపారు. అన్ని పనులు షెడ్యూల్ లో మాత్రమే ఇవ్వబడతాయి. సిఎస్ఆర్ వెబ్సైట్లో csr-sssdistrict.com “మండల్లను జాబితాకు జోడించడానికి సిఎస్ఆర్ లాగిన్లో జోడించాలన్నారు. పరిశ్రమల యాజమాన్యాలు సమాజ ప్రయోజనకరంగా ఆదర్శంగా నిలవాలన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయకుమార్ , పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, డిపిఓ సమిత, డిఇఓ కృష్ణప్ప, జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకట సుబ్బయ్య, డిఎంహెచ్ఓ డాక్టర్ మంజువాణి, వివిధ కంపెనీల అధికారులు పాల్గొన్నారు.

# మౌనం అర్ధాంగీకారం..!!

- స్కానింగ్ స్కామ్ పై నోరు మెదపరే..? - ఎవరిని కాపాడాలని ఈ కప్పదాట్లు.. - పాత్రదారులు.. సూత్రధారులపై చర్యలేవి..?

- 'నేటి దినపత్రిక సూర్య'లో స్కానింగ్ స్కాం కథనం ప్రచురితమై ఏడు రోజులైనా అంత గప్చుప్.. - రిజిస్ట్రేషన్ శాఖలో వింత పోకడ

**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం రిజిస్ట్రేషన్ శాఖలో చోటుచేసుకున్న స్కానింగ్ స్కాం బాగోతాన్ని బట్టబయలు చేస్తూ నేటి దినపత్రిక సూర్య లో ప్రచురించిన కథనం సంచలనమైంది. భూముల అక్రమ రిజిస్ట్రేషన్, నకిలీ చలానాల కుంభకోణం, ప్రతి డాక్యుమెంటుకు ఫిక్స్ రేట్ వంటి అవినీతి అక్రమాల గురించి విన్న ప్రజలకు భవిష్యత్తు అవినీతికి ఇప్పటినుండే మార్గం సుగమం చేసుకునే విధంగా తెరదీసిన స్కానింగ్ స్కాం గురించి విని కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి. గతంలో కేవలం రిస్కానింగ్ చేయాల్సి వస్తేనే మెమోలు ఇచ్చిన దాఖలాలు రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖలో ఉన్నాయి. మరి అలాంటిది కావాలనే వందల కోట్ల విలువచేసే ఆస్తి పత్రాలను డిజిటలైజేషన్ చేయకుండా ఉన్న వ్యవహారాన్ని జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు లైట్ గా తీసుకోవటాన్ని చూస్తే తిలాపాపం తలపిడికెడు అని అర్థం చేసుకోవాలా..? కోట్లాది రూపాయలు విలువచేసే భూమి పట్టాలను డిజిటలైజేషన్ చేయకుండా డమ్మీ పత్రాలను దగ్గర పెట్టుకొని వర్తమాన, భవిష్యత్తు అవినీతికి ఇప్పటి నుండే బాటలు వేసుకున్న సూత్రధారులు, పాత్రధారుల పై చర్యలు తీసుకోవాల్సిన రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు గమ్మునుండడం వెనుక అంతర్యమేమిటి..? మౌనం అర్ధాంగికారమని తెలుసుకోలేరా అని ఆ శాఖకు చెందిన వర్గాలే అంటుండడం గమనార్హం. మరి కాదు కూడదు అంటే నేటి దినపత్రిక సూర్యలో స్కానింగ్ స్కాం శీర్షికన కథనం ప్రచురితమై 7 రోజులు పూర్తయినా.. ఎందుకు అధికారులు నోరు మెదపడం లేదు.

### అసోసియేషన్ మాటున అన్నీ తానై..

అనంతపురం జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ అవినీతికి ఆనవాలుగా మారింది. ఈ శాఖలో పనిచేస్తున్న అధికారుల తీరు తీవ్ర విమర్శల పాలవుతోంది. రిజిస్ట్రేషన్ శాఖలో సెప్టెంబర్ మాసంలో జరిగిన బదిలీల వ్యవహారంలో అసోసియేషన్ మాటున అన్ని తానై ఓ సబ్ రిజిస్టర్ పాల్పడిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. అనంతపురం జిల్లాలోని ఓ ప్రధాన పట్టణ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ గా పనిచేస్తున్న ఆయన అవినీతి అక్రమాల చిట్టా చాంతాడును మించిపోయింది. ఆ అధికారి అవినీతి అక్రమాల పుట్టలో దాగి ఉన్న ఆధారాలను మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

### ఎవరిని కాపాడాలని ఈ కప్పదాట్లు..

వర్తమానంతో పాటు భవిష్యత్తు అవినీతి అక్రమ వసూళ్లకు బీజం వేసే విధంగా స్కానింగ్ స్కాంకు తెర తీసిన సూత్రధారులు పాత్రధారులపై చర్యలు తీసుకోవాల్సిన రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారుల కప్పదాట్లు దేనికి సంకేతం..? తమ పత్రాలు భద్రమేనన్న భ్రమలో ఉన్న హక్కుదారులు పొరపాటునో.. గ్రహపాటునో.. మాన్యువల్ గా ఉన్న పత్రాలను పోగొట్టుకుంటే వారి పరిస్థితి అగమ్య గోచరమే. పబ్లిక్ లీగల్ ఒపీనియన్ కు వెళితే కేవలం డాక్యుమెంట్ మొదటి కాగితం మాత్రమే డిజిటలైజేషన్లో ఉంటుంది. ఈ స్కానింగ్ స్కాం లో విక్రయించిన వారి వివరాలు, కొనుగోలు చేసిన వారి వివరాలు అందులో కనిపించే ప్రసక్తే ఉండదు. గతంలో కేవలం రీ స్కానింగ్ చేయాల్సిన సందర్భాలలో కూడా సంబంధిత సిబ్బందికి మెమోలు ఇచ్చిన దాఖలాలు రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖలో అనేకం ఉన్నాయి. మరి ఇంత పెద్ద స్కాం కు బహిరంగంగా బరితెగించి మరి పాల్పడుతున్న అనంత రిజిస్ట్రేషన్ శాఖలోని కార్యాలయ అధికార ఉద్యోగ సిబ్బంది పై కనీస చర్యలు లేకపోవడం చూస్తే.. వినేందుకు చిన్నదిగా.. తడిమి చూస్తే పెద్దదిగా కనిపించే ఈ స్కానింగ్ స్కాం లో అందరూ పాత్రధారులేనా... మరి జిల్లా ఉన్నత అధికారి అయిన చర్యలు తీసుకుంటారా.. లేక ఆయన మౌనం అంగీకారమే అని అవగతం చేసుకోవాలా.. వేచి చూద్దాం.

# విధేయునికే పట్టం..

## - రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన

## తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు నాగల్లీ రాజుకు చోటు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్గా హీరేహాళ్ కు చెందిన తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు నాగల్లీ రాజు ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. గత 43 సంవత్సరాలు గా పార్టీని అంటిపెట్టు కొని నిలుచున్న ధీరుడుగా హీరేహాళ్ లో మండలంలో ఏకచత్రాధిపత్తిగా సుదీర్ఘ కాలం పాటు పయనించి నా ధీరుడు కి తెదప కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మంగళవారం విడుదల చేసిన జాబితాలో నాగల్లీ రాజుకు చోటు కల్పించారు. ఈ సందర్భంగా ఆయన సూర్య తో మాట్లాడుతూ పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీ జెండా నే అంటిపెట్టుకున్నందుకు ఈరోజు మంచి పదవి వరించిందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పేదల పార్టీ, బడుగు బలహీనవర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ నేనని ఆయన కొనియాడారు. ఆయన చేసిన సేవలకు ప్రభుత్వం, పార్టీ గుర్తించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ పదవి కి సహాయ సహకారాల అందించిన మంత్రి పయ్యావుల కేశవ్ కు, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులకు, కృతజ్ఞభిమానాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన అనుచరులు, మండలంలో పెద్ద ఎత్తున ఆయనకు పూల మాలలతో ఘన సన్మానం నిర్వహించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

# తెప్పోత్సవ కార్యక్రమంను జయప్రదం చేయండి..

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని శ్రీ రంగరాయల చెరువులో ఈనెల 13వతేదీ అనగా బుధవారం నేడు నిర్వహించే తెప్పోత్సవ కార్యక్రమంను జయప్రదం చేయాలని శింగన మల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు. తెప్పోత్సవంలో భాగంగా శ్రీ గోల్కొండ వెంకటరమణ స్వామి, శ్రీకన్యకాపరమేశ్వరి, శ్రీదుర్గాంజనేయస్వామి, శ్రీషిరిడి సాయి శ్రీ సీతారామ,లక్ష్మణ, ఆంజనేయస్వామి, శ్రీశివపార్వతులు, శ్రీనగరేశ్వర స్వామి విగ్రహాలు తెప్పలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించ బడుతుందని ఆమె తెలియజేశారు. తెప్పోత్సవ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ పాల్గొంటారన్నారు. ఆయనతో పాటు శింగనమల నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు బండారు లీలావతి, రవికుమార్ తెప్పోత్సవం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలియజేశారు. కార్తీక మాసంలో నిర్వహించే తెప్పోత్సవ కార్యక్రమం ఆరోగ్యానికి కూడా ఎంతో శుభప్రదం అని తెలియజేశారు. మండల ప్రజలు, భక్తాదులు పాల్గొని కార్యక్రమంను జయప్రదం చేయవలసినదిగా ఆమె విన్నవించారు.

# రాష్ట్రబడ్జెట్లో చేనేతలకు తీవ్ర అన్యాయం

**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర బడ్జెట్లో చేనేతలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఏపీ చేనేత కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటనారాయణ, గౌరవాధ్యక్షులు వెంకటస్వామిలు పేర్కొన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో మం గళవారం వారు మాట్లాడుతూ... సోమవారం జరిగిన రాష్ట్ర బడ్జెట్లో 2లక్షల 94వేల కోట్లు అనేకరంగాలకు గత బడ్జెట్ కంటే అదనంగా కేటాయించారన్నారు. అయితే వ్యవసాయం తరువాత చేనేత ఫరిశ్రమపై ఎంతో మంది ఆధారపడిజీవిసు బిన్నారన్నారు. అలాంటి పరిశ్రమకు కూటమి ప్రభుత్వంలో కూడా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతకు ప్రాధాన్యత ఇవ్వాల్సింది పోయి ఎక్కడా కూడా చేనేతకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ఎన్నికల సమయంలో చేనేతలను అన్ని విదాల ఆదుకుంటామని చెప్పిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో మొండిచెయ్యి చూపిందన్నారు. గత వైసీపీ హయాంలో ప్రభుత్వం నేతన్న నేస్తం పథకానికిరూ.198 కోట్లు తమ వార్షిక బడ్జెట్లో రూ.200 కోట్లు కూటాయిస్తే ఆ ప్రభుత్వం పై బడ్జెట్ చాలదు రూ.1000 కోట్లు కేటాయించాలని ఆందోళనలు చేయడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం




కూడా చేనేతపై చిన్నచూపు చూడటంఆశ్చర్యం కల్గిస్తుందన్నారు. రాష్ట్రంలోని సహకార సంఘాలకు గత ఆరు సం వత్సరాల నుంచి ఎన్నికలు నిర్వహించకుండా సహకార సంఘాలకు రావాల్సిన రూ. 98 వేల కోట్లు చెల్లించకుండా సహకార సంఘాలను నిర్వీర్యం చేస న పరిస్థితి మనందరికి తెలుసన్నారు. కావున రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు రూ.2వేల కోట్లు కేటాయించి ఆదుకోవాలని వారు కోరారు.

# టిసి వరుణ్కు అహుడ చైర్మన్ ఇవ్వడం హర్షనీయం

**- జనసేన నేత వాసగిరి మణికంఠ**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ గుత్తి పట్టణం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ బాద్యుడు వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం - హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ ఆధారిటీ చైర్మన్ పదవి టిసి వరుణ్ కు కేటాయించడం హర్షనీయమని నవసమాజ నిర్మాణానికి నడుంబిగించిన కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా 15 సంవత్సరాలుగా సుదీర్ఘ రాజకీయ ప్రయాణం చేసినా ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టిసి వరుణ్ నీ గుర్తించి అహుడా చైర్మన్ పదవిని ఇవ్వడం శుభ పరిణామం పేర్కొన్నారు. యువ నాయకుడిగా ప్రజా రాజ్యం పార్టీలో అడుగుపెట్టి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి 2019 ఎన్నికలలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా పోటీ చేసి, ఓడిపోయిన కృంగిపోకుండా తర్వాత 2024 ఎన్నికల్లో సీటు ఇవ్వకపోయినా పవన్ కళ్యాణ్ ఆదేశాలను శిరసావహిస్తూ కూటమి విజయానికి దోహదపడి మరి ముఖ్యంగా ఆయన విలాసవంతమైన జీవితాన్ని వదిలేసి ఎన్నో కష్టనష్టాలను భరించి, మరి వాటిని అధికమించి అహుడా చైర్మన్ గా ఎన్నికవ్వడం మాకు ఎంతో సంతోషంగా ఉందని ముఖ్యంగా ఈ నెల 14వ తారీఖున ఉదయం 10:30 గంటలకు గుత్తి బాటలో సుంకులమ్మ




ఆలయం నుండి వయా గుత్తి పట్టణం మీదుగా అనంతపురం పట్టణం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలుగుదేశం, బిజెపి, జనసేన కుటుంబ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుత్తి మండల, పట్టణ అధ్యక్షులు పోతురాజుల చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్ గుత్తి సీనియర్ నాయకులు నాగయ్య రాయల్, అశ్వ నాగప్ప, అఖండు భాష, ధను, మిద్దె ఓబులేసు, హసన్, రమేష్ గుంతకల్ నాయకులు కసాపురం నంద, గాజుల రాఘవేంద్ర, సుబ్బయ్య, అమర్, సుంకర నాగరాజు, లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు
# పరిష్కరించాలి - ఎస్టీయు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయుల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన నూతన కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని, ఆలస్యం, అలసత్వం లేకుండా 12వ పిఆర్సీకి సంబంధించిన మధ్యంతర భృతిని(ఐఆర్) ప్రకటించాలని ఎస్.టి.యు జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. నేడు బెలుగుప్ప మండలం "సమస్యల సేకరణ- సభ్యత్వ నమోదు" కార్యక్రమంలో భాగంగా మంగళవారం కాలువపల్లి, దుద్దే కుంట అంకంపల్లి ,రామసాగరం, తగ్గుపర్తి, బెలుగుప్ప కోనంపల్లి, జీడిపల్లి, గొల్లలదొడ్డి తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు చేయడం జరిగినది. ఇందులో భాగంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షలకు అనుగుణంగా 12వ పిఆర్సీలో భాగంగా మధ్యంతర భృతిని ప్రకటించి గత పిఆర్సీకి సంబంధించిన బకాయిలను, పెండింగ్ లో ఉన్న డిఏ బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, ఎపిజిఎల్ఐ ఫైనల్ పేమెంట్లు, మెచ్యూర్ అయిన బాండ్ల పేమెంట్లు చెల్లించాలని కోరారు. అలాగే పురపాలక ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు, జిపిఎఫ్ సౌకర్యం కల్పించాలని, అనంతపురం జిల్లాలో ఆగిపోయిన ఇంగ్లీష్ ఉపాధ్యాయుల పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. కె.జి.బి.వి ఉపాధ్యానీయులకు ఎం.టి.ఎస్ అమలు చేస్తు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న జీవో.117 రద్దు చేయాలని, 3, 4, 5 తరగతుల విలీనాన్ని రద్దు చేసి ప్రతి తరగతికి ఉపాధ్యాయుడిని కేటాయించాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమం కొనసాగించాలని కోరారు. అలాగే పాఠశాలల సమాచారం పంపడానికి వీలుగా ఉన్నత పాఠశాలలకు, స్కూల్ కాంప్లెక్స్ కు డిజిటల్ అసిస్టెంట్ ను కేటాయించాలని కోరారు. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపజేయాలని కోరారు. 1998, 2008 డీఎస్సీ ఎం.టి.ఎస్ ఉపాధ్యాయులకు 62 సంవత్సరాల పదవీవిరమణ వయస్సు, రెగ్యులర్ ప్రాతిపదికన నియామకం చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప మండలం ఎస్టీయు నాయకులు ఇమామ్ సాహెబ్, నాగరాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.





# 14న ఉచిత కంటి ఆపరేషన్ మెగా వైద్య శిబిరం

**-ప్రజలు సద్వినియోగం చేసుకోండి.. రామమూర్తి**

**రామగిరి మేజర్ న్యూస్:** ఈనెల 14వ తేదీన పేరూరులో ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుందని మెగా వైద్య శిబిరం నిర్వాహకుడు కోడి రామ్మూర్తి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కంటిలో శుక్లంలు ఉన్నవారికి పరీక్షలు ,ఆపరేషన్లు పేదవారికి పూర్తిగా ఉచితంగా అందించబడనని, ఈ శిబిరంలో కంటి ఆపరేషన్లు అర్హులైన వారికి అదే రోజు లేదా మరుసటి రోజు బెంగళూరుకు తీసుకువెళ్లి శంకర కంటి ఆసుపత్రి నందు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి తిరిగి పేరూరుకు ఉచితంగా చేర్చబడతామని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుకుంటున్నాను అని ఆయన తెలిపారు.

# ఉచిత న్యాయ సేవా సదస్సు

**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం శ్రీ హరి పురం గ్రామంలో మహిళాశక్తి అధ్యక్షురాలు సుబ్బమ్మ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవ సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, పాలక వర్గం సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాల



పాత్ర గురించి,మద్యపానం వలన కుటుంబంలో ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నాము అనే విషయాలపై ఒక నాటిక ప్రదర్శించడం జరిగింది. అలాగే సొసైటీ కార్యనిర్వహణాధికారి . కాంచన సమాజంలో మహిళల యొక్క పాత్ర గురించి క్లుప్తంగా వివరించి తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాహాశక్తి సీఈవో రమీజ హాజరు కావడం జరిగింది

# ఎస్సైను కలిసిన తెదేపా నాయకులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ అర్బన్ ఎస్సై జనార్ధన్ నాయుడు ను తెదేపా మండల కన్వీనర్ ఎన్. విజయభాస్కర్, మండల కార్యదర్శి మోపిడి గోవిందు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారెన్న, నాయకులు ఇంద్రావతి సుధాకర్, ఆమిద్యాల ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిశారు.



మంగళవారం అర్బన్ ఎస్సై జనార్ధన్ నాయుడును కలిసిన తెదేపా నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. బాధితులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని కోరారు. ఎస్సై జనార్ధన్ నాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించేది లేదని, వాటి నియంత్రణలో అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని ఎస్సై జనార్ధన్ నాయుడు నాయకులను కోరారు. గతంలో నియోజకవర్గంలో పనిచేసిన అనుభవం ఉందని, బాధితులకు న్యాయం జరిగే విధంగా తన వంతు విధులు నిర్వాప్తిస్తానని ఎస్సై తెలిపారు.

# శివకుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన దేవాంగం శివరాజ్ కు రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో శివరాజ్ కు ఎడమ చెయ్యి విరిగింది. చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన శివరాజ్ ను మంగళవారం పరామర్శించ చేనేత అయినటువంటి, శివరాజ్ ఇంటికి వెళ్ళి కుటుంబానికి రూ.15,500లు ఆర్థిక సాయం అందించారు మండల తొగట వీరక్షత్రీయ సంఘం అద్యక్షుడు సిసి హరి ఆయనతో మాట్లాడి, ప్రమాదం జరిగిన తీరు తెలుసుకున్నారు. దేవుడి దయ వల్ల, తల్లిదండ్రుల ఆశీశులతో ఈ ప్రమాదం నుండి బయట పడ్డావని ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరమని తెలియజేశారు. ఆడపిల్లల తండ్రి అయిన శివరాజ్, తన పిల్లలకు తల్లి లేకున్న, తల్లి లేని లోటునీ తండ్రి స్థానంలో ఉండి, ఓ తల్లిలా తన ముగ్గురు ఆడపిల్లలను పెంచి పోషించి, ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చెశాడని, అలాంటి తండ్రికి ఇంత పెద్ద కష్టం వచ్చిందని తెలిసిన వెంటనే తన కోసం నేసే కులస్థులందరం కుటుంబానికి కొండంత అండగా మేం ఉంటామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎగువెంటి రామాంజనేయులు, గూడూరు రమేష్, బండా శివప్రసాద్, గట్టు మహేంద్ర, రంగన గోపాల్, స్టోర్ బాబు, పామిశెట్టి ఈశ్వర్, జగదిష్, మనోహర్, జక్కా రాము, కందికుంట నవీన్, బత్తుల పవన్ కుమార్, తూర్పు దామోదర తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వర సిద్ధి వినాయక ధ్వజస్తంభ ప్రతిష్ఠకార్యక్రమం

-మూడవరోజు సరస్వతీ పూజ, శత్రుదోష నివారణ పూజ కార్యక్రమాలు
-మలయాళ పండితులు బ్రహ్మశ్రీ
-శ్రీరంగం సరున్మోహన్ తంత్రి చేత చిన్నారులకు అక్షరాభ్యాసం





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** శ్రీ వరసిద్ధి వినాయక ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా మూడవ రోజైన మంగళవారం భక్తులు, దంపతులు పాల్గొని వేద పండితులచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ పూజా కార్యక్రమాలన్నీ మలయాళ పండితులు బ్రహ్మశ్రీ శ్రీరంగం సరు న్మోహన్ తంత్రి ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. పూజా కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం 7 గంటలకు 108 కొబ్బరికాయల హెూమం (కర్మ విమోచన పూజ) ఈ కార్యక్రమం దంపతులు పూజలో పాల్గొని వారు గోత్రాలను నామాలను ఉచ్చరించి కర్మ విమోచన పూజాలు నిర్వహించి అనంతరం కొబ్బరికాయలను హెూమంలో వేయడం జరిగింది. ఉదయం 10గంటలకు వేద పండితుల చేత సరస్వతీ పూజ ఘనంగా నిర్వహించి అనంతరం చిన్నారులకు వేద పండితులు అక్షరాభ్యాసం చేయించారు, సాయంత్రం గణపతి దేవాలయ ఆవరణము నందు శత్రుదోష నివారణ పూజ (కాళీ పూజ) మరియు దీపారాధన అత్యంత వైభవంగా నిర్వహించారు. ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమంలో చివరి రోజు బుధవారం నాడు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందనీ, కార్యక్రమాలు ఉదయం 6 గంటలకు గణపతి హెూమం 9:00 నుంచి 10:45 నిమిషాల వరకు విశేష పూజలు (పున: ప్రతిష్ట) అనంతరం "ధ్వజస్తంభ ప్రతిష్ట " భక్తులు ప్రజల నడుమ నిర్వహించెదరు. మధ్యాహ్నం 12 గంటలకు మహా మంగళహారతి కార్యక్రమం, వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం కార్యక్రమాలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని హెూమాలను తిలకించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదలు అందించారు, వచ్చిన భక్తులతో ఆలయ ప్రాణంగామంతా కిటకిటలాడింది.

# మాదిగల ఆత్మీయ కలయిక సదస్సును విజయవంతం చేద్దాం

-ఎంఈఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురంలో ఎంఈఎఫ్ ఎమ్మార్పీఎస్, ఆధ్వర్యంలో మంగళవారం నాడు, స్థానిక ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ నెల 16న పర్యటిస్తున్న మందకృష్ణ మాదిగ సత్యసాయి జిల్లాలోని ప్రతి మాదిగలు పెద్ద ఎత్తున పాల్గొని పెనుగొండ పట్టణంలో జరగబోయే ర్యాలీని విజయవంతం చేయాలని మరియు అనంతరం అనంతపురం పట్టణంలోని లలిత కళా పరిషత్ ఆడిటోరియంలో సమావేశాన్ని విజయవంతం చేయాలని మాది ఉద్యోగుల సమైక్య రాష్ట్ర నాయకులు మధుసూదన్ సాకేత్ మరియు శివకుమార్ పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను జిల్లా యూనిట్ గా చేయడం సంతోషదాయకమని వర్గీకరణ చేయబోతున్న నారా చంద్రబాబు నాయుడు ఎన్డీఏ ప్రభుత్వం కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సతీష్ కుమార్, సీనియర్ నాయకులు ఆంజనేయులు, ఎం ఈ ఎఫ్ గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, ఎం ఈ ఎఫ్ జిల్లా కార్యదర్శి రాము, ఎమ్మార్పీఎస్ నాయకులు బహుజన నాగార్జున, నాగరాజు, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

# హెూంగార్డ్ కుటుంబానికి ఉద్యోగ ఉత్తర్వులు : ఎస్పీ

హెూంగార్డు కుటుంబానికి రూ.5లక్షల చెక్కు పంపిణీ



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలంలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన హెూంగార్డ్ చెన్నప్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. చెన్నప్ప భార్య చంద్రకళకు కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఉత్తర్వుల నియామక పత్రాన్ని జిల్లా ఎస్పీ వి రత్న ఐపిఎస్ అందజేశారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో మరణించిన హెూంగార్డ్ నాగప్ప భార్యకి ఐదు లక్షల ఎక్స్ గ్రేస్ కింద నగదు చెక్కును ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఎటువంటి సమస్య ఉన్న పోలీసు శాఖ అండగా ఉంటుందని, మీ సమస్యలు ఏమున్న తనను నేరుగా కలవచ్చు అని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఏఆర్ డీఎస్పీ విజయ్ కుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సిరివరం గ్రామంలో గ్రామ సభ



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సిరివరం గ్రామంలో సర్పంచ్ నేత్రావతి ఆధ్వ ర్యంలో గ్రామ సభ నిర్వ హించారు. ఈ కార్య క్రమానికి మండల పరిది లోని అధికారులు పాల్గొని ఆయా సంబంధిత శాఖల కు సంబంధించిన ప్రజా సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు. సిరివారం గ్రామంలో పెన్షన్ 5 హౌసింగ్ 4 ఎలక్ట్రిసిటీ సంబంధించి 1 ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరివారం గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై సమావేశం



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ఉర్దూ పాఠశాల ప్రాంగణము నందు 2025-26 సంవత్స రానికి పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై మండల స్థాయి అధికారులు గ్రామ కార్యద ర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని అవి ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలు ఉండాలని ఎంపీడీవో నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి ఆనందకుమార్, టిఓటిలు రమేష్, సాయిప్రసాద్, నేత్ర, చంద్రకళ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు శుభవార్త..

-సబ్సిడీ విత్తన వేరుశనగకాయలు నమోదు చేసుకోండి...
-మండల ఇంచార్జ్ వ్యవసాయ అధికారి ఉదయ్ కుమార్



**రామగిరి మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం రైతులకు శుభవార్తను అందించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ ద్వారా ఈ సంవత్సరం రైతులకు రబీ సీజన్ కు సంబంధించి బోర్లు బావుల ద్వారా వ్యవసాయం చేసే రైతులకు వేరుశనగ కాయలు సబ్సిడీ రూపంలో ఇవ్వబడుతుందని మండల ఇంచార్జ్ వ్యవసాయ అధికారి ఉదయ్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఒక బస్తా 30 కేజీలు 1728 రూపాయలు, 90 కేజీలు 5184 రూపాయలు ఒక్కొక్క రైతుకు గరిష్టంగా మూడు బస్తాల వరకు ఇవ్వబడును అని ఆయన తెలిపారు. వేరుశనగ కాయలు కావలసిన రైతులు రైతు సేవా కేంద్రంలో పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ కార్డు కరెంట్ రిమాండ్ నోటీసు తీసుకువచ్చి రిజిస్టర్ చేయించుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ నుండి ఉత్తర్వులు అందిన వెంటనే విత్తన వేరుశనగ కాయలను రైతులకు అందజేయబడతాయని కావున రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మండల ఇంచార్జ్ వ్యవసాయ శాఖ అధికారి ఉదయ్ కుమార్ పేర్కొన్నారు.

# కోదండ స్వామి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు



**కూడేరు, మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని జల్లిపల్లిలో మంగళవారం శ్రీ కోదండ రామస్వామి దేవాలయం నందు కార్తీక మాసం ఏకాదశి పర్వదినం సందర్భంగా సీతారాముల ఉత్సవ విగ్రహాలను. భక్తి శ్రద్దలతో భజనలు సేస్తూ పల్లకిలో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతి గ్రామ్

# జానకి రామయ్య కాలనీలో చోరీ కలకలం

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మండలం కప్పలబండ పంచాయతీలోని ప్రశాంతి గ్రామ్ జానకి రామయ్య కాలనీలో నివాసం ఉంటున్న శ్రీధర్ ఇంట్లో సోమవారం రాత్రి చోరీ జరిగింది. ఈ ఘటనలో దాదాపు 10 తులాలు బంగారం, ఒక కిలో వెండి, మరియు 5 వేల రూపాయల నగదు చోరీ అయినట్లు శ్రీధర్ తెలిపారు. శ్రీధర్ వివరాల ప్రకారం, సోమవారం రాత్రి పిల్లలకు అనారోగ్యం రావడంతో కుటుంబంతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వెళ్ళి తిరిగి మంగళవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా, ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించారు. ఈ విషయమై రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వగా, క్లూస్ టీంతో కలిసి అక్కడికి వచ్చి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. ఈ ఘటన స్థానిక ప్రజలలో భద్రతపై ఆందోళన కలిగించింది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నాయిబ్రాహ్మణులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన డా జిలాన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** కడప జిల్లాలో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి నాయి బ్రాహ్మణులను కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన డాక్టర్ జిలాన్ భాష వెంటనే నాయిబ్రాహ్మణులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నాయి బ్రాహ్మణులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా సవిత మహర్షి సంగం అధ్యక్షులు బీఎన్. మూర్తి, సంఘ సభ్యులు మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులపై డాక్టర్ జిలాన్ భాష అనుచిత వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరమని, ఏదైనా ఉంటే రాజకీయ విమర్శలు చేసుకోవాలే కానీ ఈ విధంగా నాయి బ్రాహ్మణులను దూషించడం మంచి పద్ధతి కాదన్నారు. ఆయన తన వ్యాఖ్యలను వాట్సాప్ ద్వారా క్షమాపణ చెబితే కుదరదని తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని రాష్ట్రంలో ఉన్న నాయిబ్రాహ్మణులందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డాక్టర్ జిలాన్ భాష ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణులు నాగేంద్ర ప్రసాద్, రమేష్ బాబు, శ్రీధర్, ఎం ఆర్ రఘు, శ్రీరాములు, రాధా కృష్ణ, బ్రాహ్మణ పెద్దలు శాంతి మూర్తి, శ్రీరాములు, జంగాలపల్లి రామాంజి, శివ, శివరాజు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



# జిలాన్ బాషా.. బహిరంగ క్షమాపణ చెప్పాలి..

## గాంధీ విగ్రహం వద్ద పార్టీలకతీతంగా నాయీబ్రాహ్మణుల నిరసన

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కడపకు చెందిన టీడీపీ నాయకులు జిలాన్ బాషా నాయీబ్రాహ్మణ కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడటాన్ని ఖండిస్తూ.. మంగళవారం నగరంలోని గాంధీ విగ్రహం వద్ద పార్టీలకతీతంగా నాయీబ్రాహ్మణులు నిరసన చేపట్టారు. జిలాన్ బాషా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ శ్రీనివాసులు, టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి మల్లికార్జున, వైసీపీ నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ.. టీడీపీ జిలాన్‌బాషా నాయీబ్రాహ్మణులను కించపరిచేలా మాట్లాడటం పట్ల తమ మనోభావాలు గాయపరిచేలా చేశారంటూ రాష్ట్రంలో నాలుగు రోజులుగా ఆందోళనలు జరుగుతున్నాయన్నారు. అయితే జిలాన్‌బాషా కేవలం వాట్సాప్ గ్రూప్‌లో మాత్రమే క్షమాపణలు అడగడం సరికాదన్నారు. ఎక్కడైతే ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడారో, అక్కడ మళ్లీ ప్రెస్‌మీట్ పెట్టి నాయీబ్రాహ్మణుల కుల పెద్దల సమక్షంలో నాయీబ్రాహ్మణులందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మూడు రోజుల్లోపు క్షమాపణ చెప్పకపోతే, రాష్ట్రం నలుమూలల నుంచి నాయీబ్రాహ్మణులందరూ తరలివచ్చి జిలాన్‌బాషా ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిఖిల్ కుమార్, వాయిద్య కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు శివకుమార్, సంగీత కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు రవీంద్ర, నగర అధ్యక్షులు పెనకచర్ల చంద్రశేఖర్, శ్రీత్యాగరాజు స్వామి సేవా సమితి అధ్యక్షులు సోమనపల్లి ప్రసాద్ ఉపాధ్యక్షులు సోమనపల్లి నారాయణస్వామి నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ఇంద్రానగర్ సూరి, ఇంద్రానగర్ సుబ్బు, రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, రామాపురం లక్ష్మీనారాయణ, రఘునాథ్, సాయి గణేష్, రెడ్డిపల్లి శ్రీనివాసులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మండలం నుంచి మార్వాడీలను పంపండి

## - ఎస్ఐ మహమ్మద్ గౌస్ కు వినతిపత్రం అందజేసిన మండల వ్యాపారస్తులు



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండలంలో వ్యాపారం చేసుకునేందుకు మార్వాడీలకు ఎటువంటి అనుమతి లేదని వారిని మండలం నుంచి పంపాలని మంగళవారం మండల వ్యాపారస్తులు ఎస్సై మహమ్మద్ గౌస్ కు వినతిపత్రం అందజేశారు. ఇందులో మండలంలోని స్థానికులు రకరకాల వ్యాపారాలు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారని ఎక్కడి నుంచో వచ్చి మండలంలోకి మార్వాడీలు ప్రవేశించి వ్యాపారం చేసుకునేందుకు అనుమతి లేదని ఎప్పటి నుంచో ఈ కట్టుబాటు స్థానిక వ్యాపారస్తుల ఐక్య నిర్ణయం అమల్లో ఉందని దానిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానికంగా నివాసం ఉంటున్న పాణి రాజ్ గుప్తా అనే వ్యక్తి మార్వాడిలను మండలంలోకి తీసుకువచ్చి తన షాపును బదుగు ఇచ్చాడని దీనిపై మండల వ్యాపారస్తులు పాణి రాజ్ కు మార్వాడిలకు మండలంలో వ్యాపారం చేసుకునేందుకు అనుమతి లేదు స్థానికులకు షాపు బాడుగకు ఇవ్వాలని ఎన్నోసార్లు వ్యాపారస్తులు చెప్పిన దాని పట్టించుకుండా అంతా నా ఇష్టమని వ్యవహరిస్తున్నాడని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మండల వ్యాపారస్తులకు న్యాయం చేయాలని వ్యాపారస్తులు జగన్ జగదీష్,సురేష్, సుధాకర్ ఎస్సై గౌస్ కు వినతి పత్రం అందజేశారు.

# సీసీ రోడ్ల నిర్మాణంపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు అవగాహన సదస్సు

## సిసి రోడ్లు నాణ్యతతో నిర్మించాలి - కార్యనిర్వాహక ఇంజనీరు మల్లికార్జున.

**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహంలో మంగళవారం అనంతపురము జిల్లా విజిలెన్స్ మరియు క్వాలిటీ కంట్రోల్ పంచాయితి రాజ్ కార్యనిర్వాహక ఇంజనీయరు కె.మాలికార్జున మూర్తి మరియు క్వాలిటీ చెక్కర్ ఉప కార్యనిర్వాహక ఇంజనీయరు నాగశేఖర్ ఆధ్వర్యంలో 5 మండలాల ఇంజనీర్ అసిస్టెంట్లకు సిసి రోడ్ల నిర్మాణం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీయర్ మల్లికార్జున మూర్తి మాట్లాడుతూ, సి.సి.రోడ్ల నిర్మాణం లో పాటించవలసిన నాణ్యత ప్రమాణాలను ఆయన ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు వివరించారు. గుత్తేదారులతో నిర్మాణంలో ఏ మాత్రం రాజీ లేకుండా పనిచేయాలని, నాణ్యతగా సి.సి.రోడ్ల నిర్మాణ చేపట్టాలని వారు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మడకశిర పంచాయితి రాజ్ ఉప కార్య నిర్వాహక ఇంజనీయరు యం. వెంకటేసులు, ఏ. ఇ. బి.నాగన్న, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నవయుగ కాలనీ వాసులకు పక్కా గృహాలు నిర్మించాలి

## - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము నగర శివారులోని నాగిరెడ్డిపల్లి సమీపంలో నవయుగ కాలనీలో నివాసముంటున్న పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి ప్రభుత్వమే పక్కా గృహాలు నిర్మించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం నవయుగ కాలనీ ప్రజల నుంచి ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తులను స్వీకరణ కార్యక్రమం సీపీఐ నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఇచ్చిన వాగ్దానాన్ని తప్పుకుండా అమలు చేయాలని ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఇవ్వాలని అడుగుతున్నామన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి, గృహ నిర్మాణ మంత్రి పార్థసారథిని కలవడం జరిగిందన్నారు. గృహ నిర్మాణానికి నిధులు ఏప్రిల్ నుంచి విడుదల చేస్తామని గృహ నిర్మాణ మంత్రి చెప్పడం జరిగిందన్నారు. ఎప్పుడు ఇచ్చిన ఇంటి నిర్మాణానికి ప్రతి ఇంటికి ఐదు లక్షలు కేటాయించాలని అడగడం జరిగిందన్నారు. నవయుగ కాలనీవాసులకు ఇక్కడున్న అయిదున్నర ఎకరాల్లో ఉంటున్న 180 కుటుంబాలకు పట్టాలి ఇప్పించి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇప్పించే దిశగా ఈ కాలనీ నుంచే పట్టాలు దరఖాస్తు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు పట్టా దరఖాస్తులను పూర్తి చేసి ఈనెల 18న వ్యక్తిగత అర్జీల సమర్పణ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా సచివాలయం వద్ద అర్జీలను ఇవ్వాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన అర్జీల నివేదికలను రాష్ట్ర ముఖ్యమంత్రి, గృహ నిర్మాణ శాఖ మంత్రి కి ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టాల అర్జీల సమర్పణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. జగదీష్, జిల్లా కార్యదర్శి సి.జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శి పి నారాయణస్వామి ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య, నగర సహాయ కార్యదర్శి రమణ, ఆలిపీర ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సంతోష్ కుమార్ ఏఐటీయుసి కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలి..

## - డిఈఓ ప్రసాద్ బాబుకు ఏపిటిఎఫ్ వినతి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని ఏపీటీఎఫ్ నాయకులు కోరారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ హేతుబద్దీకరణలో తప్పిదాలు-అసంబద్ధాలపై రిజిస్టర్ అయివున్న.. రెండు నెలలుగా పరిష్కారానికి నోచుకోని గ్రీవెన్స్ లను తక్షణమే పరిష్కరించి బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. అనంతపురం జిల్లాలో కోర్టు కేసుల కారణంగా నిలిచిపోయిన ఇంగ్లీష్ ప్రమోషన్ల సమస్యను విద్యాశాఖ డైరెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఇంగ్లీషు ప్రమోషన్ల సమస్యను పరిష్కరించుటలో కృషి చేయగలరని విజ్ఞప్తి చేశారు. 2003 డీఎస్సీ తర్వాత నుండి విడుదల చేయని పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ రెగ్యులరైజేషన్ లిస్టు తయారుచేసి డీఈవో బ్లాక్ లో ఉంచాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రమోషన్ల సీనియారిటీ లిస్ట్ వెంటనే ప్రకటించి షెడ్యూల్ ప్రకారం ప్రమోషన్లు నిర్వహించాలని, జడ్పీహెచ్ఎస్ బుక్కరాయసముద్రం పాఠశాలలకు 18 సెక్షన్లకు ఒక హిందీ ఉపాధ్యాయుడు ఉన్నారు.ఆ పాఠశాలకు మరొక హిందీ ఉపాధ్యాయిన్ని వర్క్ అడ్జస్ట్మెంట్ కేటాయించాలని కోరారు. అపార్ ఐడి జనరేషన్ కొరకు విద్యార్థుల ఆధార్లో ఉన్న కరెక్షన్స్ చేయించుట కొరకు కలెక్టర్ తో మాట్లాడి, ప్రతి పాఠశాలలో ఆధార్ కరెక్షన్స్ కేంద్రాలు ఏర్పాటుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పై సమస్యలను త్వరగతిన పరిష్కరించడంలో చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీ, ప్రత్యేక ఆహ్వానితులు వెంకట రెడ్డి,జిల్లా పూర్వ అధ్యక్షులు రవీంద్ర, సత్య ప్రసాద్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ ఆంజనేయ నాయక్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ అశోక్ నాయక్, జిల్లా నాయకులు ఫక్రుద్దీన్, తిరుపాల్ నాయక్, నరసింహులు, హుస్సేన్ ఖాన్ బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

# 100 రూపాయల సభ్యత్వంతో రూ.5 లక్షల బీమా

**పరిగి మేజర్ న్యూస్ :**తెలుగుదేశం సభ్యత్వంతో కార్యకర్తలకు గుర్తింపు, భరోసా ఉంటాయని పరిగి మండలం ప్రధాన కార్యదర్శి కాపు సెట్ల సంజీవరాయప్ప అన్నారు. మంగళవారం గోరవనహళ్లిలో నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్ర మానికి జనసేన నాయకులు టిడిపి నాయకులు కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా కాపు సెట్ల సంజీవరాయప్ప మాట్లాడుతూ నందమూరి తారకరామారావు తరువాత నారా చంద్ర బాబు నాయుడు పార్టీని ముందుకు తీసుకెళ్తూ అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారన్నారు. ఇప్పటికే 70 లక్షల సభ్యత్వంతో బలమైన పార్టీగా ఎదిగిందన్నారు. ప్రతి కార్యకర్త చెల్లించిన సభ్యత్వ రుసుం మొత్తం తిరిగి కార్యకర్తలకు లబ్ది చేకూరే విధంగా యువనేత నారా లోకేష్ సరికొత్తగా ఆలోచించి ఇన్సూరెన్సు పథకాన్ని ప్రవేశ పెట్టారని అన్నారు. చనిపోయిన కార్యకర్తలకు గతంలో ఇచ్చిన రూ 2లక్షల పరిహారం రూ. 5లక్షలకు పెంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాత్తప్ప బాలు మూర్తి గ్రామస్తులు నాయకులుపాల్గొన్నారు.



# చిరుత మృతి అనుమానాస్పదం

## - అటవీ అధికారులు నిర్లక్ష్యమా!పనితీరు మెరుగ్గా లేనట్లా?

## - టీ ఎన్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మురళీ బాబు.



**మడకశిర,మేజర్ న్యూస్ :** పట్టణ పరిసరాలు చుట్టు పక్కల పరిసర ప్రాంతాలకు కొండలు గుట్టలు ఉండడం తో వన్యప్రాణులు జన సంచారం ఉన్న పరిసర ప్రాంతాల్లో ప్రమాదం బారిన పడి మృతి చెందలేదని, వన్య ప్రాణులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత అటవీశాఖ అధికారులకు లేదా అన్నారు.చిరుత మృతి అటవీ శాఖ అధికారుల భాధ్యత లోపం గా పేర్కొనవచ్చని టీ ఎన్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి బాబు తెలిపారు. గతంలో చిరుత పులులు మెలావాయి గ్రామ పంచాయితీ కొండ గుట్ట పరిసర ప్రాంతాల్లో మృతి చెందాయని, నిన్నటి రోజు సోమవారం నిత్యం రద్దీగా ఉన్న ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి చిరుత మృతి చెందడం అనుమానంగా ఉందన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో జింకలు బెడద ఎక్కువగా ఉండడంతో పంటలకు రక్షణ కల్పించాలని అటవీశాఖ అధికారులకు రైతులు తెలియజేసినప్పటికీ అధికారులు స్పందించలేదన్నారు. వన్యప్రాణులు గ్రామీణ ప్రాంతాల్లోకి చొరబడి ప్రజలపై దాడి చేయక ముందే అటవీశాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి అప్రమత్తంగా ఉండి ప్రజల ప్రాణాలు కాపాడాలని టీ ఎన్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి బాబు తెలిపారు.

# ఆశా వర్కర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి : సిఐటియు



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలో ఏపీ ఆశా వర్కర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల మేరకు జీ ఓ ను విడుదల చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 18న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా, మండల, ఆర్డీవోల కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా వైద్యాధి కారిణి డాక్టర్ మంజు వానికి ఆశా వర్కర్ల యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ వెంకటేష్, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం కోశాధికారి వెంకటేష్, జిల్లా ఆశా వర్కర్ల కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వినతి పత్రం కార్యాలయంలో అందజేశారు. వెంటనే స్పందించిన డిఎంహెచ్వో ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని , హామీ ఇచ్చారు.ఈ నెల 18న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన విషయాన్ని కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. అనంతరం ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ ఆశ వర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలని, ఆశ వర్కర్లు అనేక రూపాల్లో వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, అప్పటి ప్రభుత్వం ఎలాంటి సమస్యలను పరిష్కరించకుండా కాలం దాటవేసిందని వాటి పరిష్కారం కొరకే ఈ నెల 18న కలెక్టరేట్లే ఎదురుగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అధికారులు ,లీడర్లు ఆశ వర్కర్లపై కక్ష సాధింపుతో వ్యవహరిస్తున్నారని వీటిని నిరసిస్తూ కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమం చేపడుతున్నామని కావున దీనిని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం సత్య సాయి జిల్లా ఆశా వర్కర్ల యూనియన్ గౌరవ అధ్యక్షులు సాంబశివ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు గత ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుని వారి సమస్యలను పరిష్కరించకుండా దాటవేసిందని కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కావస్తున్న నేటికీ వారి సమస్యలను పరిష్కరించలేదని,కావునా కూటమి ప్రభుత్వమైన ఆశ వర్కర్ల న్యాయమైన కోర్కెలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మహాలక్ష్మి, హనుమక్క ,అంజనమ్మ, రాజేశ్వరి ,రజియా, గాయత్రి, సహాయ కార్యదర్శి గంగులమ్మ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లల్లో నిమోనియా వ్యాధిని నివారించండి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రపంచ నిమోనియా దినం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇంచార్జ్ అధికారి డాక్టర్ సుజాత కార్యాలయంలో ని తన ఛాంబర్ లో పత్రికా సమావేశం మరియు పోస్టర్ల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సుజాత , ప్రోగ్రాం అధికారి డాక్టర్ యుగంధర్ నిమోనియా వ్యాధి గురించి వివరించడం జరిగింది.

### నిమోనియా వ్యాధి..

ఐదు సంవత్సరం ల లోపు పిల్లలకు ప్రాణాంతకమైన వ్యాధిగ ఉన్నదని నిమోనియాఅను వ్యాధి ఊపిరితిత్తులలో అసాధారణ ద్రవం చేరడం వలన శ్వాస తీసుకోవడానికి ఇబ్బందిని కలిగించే పరిస్థితి దీనిని ఊపిరితిత్తులలో నెమ్ము చేరడం అని కూడా అంటారని, నిమోనియా వ్యాధి ఒకరి నుండి ఒకరకు వ్యాపిస్తుందని మనం శ్వాస తీసుకుంటున్నప్పుడు గాలితో పాటుగా నిమోనియా వ్యాధి కారక క్రిములు వైరస్, బ్యాక్టీరియా,ఫంగస్ ఒకరి నుండి ఒకరికి చేరి ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ కలుగుతుందని ఐదు సంవత్సరంలోపు పిల్లలకు పోషకాహార లోపం కలిగిన పిల్లలకు మరియు 60 సంవత్సరాలు పైబడిన వారికి ఈ నిమోనియా వ్యాధి తీవ్రంగా వ్యాపిస్తుందని ఈ వ్యాధి యొక్క లక్షణాలు దగ్గు, జ్వరము,చాతినొప్పి, గళ్ళ పడడం, చర్మం నీలి రంగులోకి మారడం,బరువు తగ్గడం మొదలగు లక్షణాలు ఉంటాయని అంతేకాక ప్రమాదకరమైన లక్షణాలు కూడా ఉంటాయని ముక్యంగా పిల్లలు శ్వాస పీల్చుకోవడానికి ఇబ్బంది పడడం, డొక్కలు ఎగవేయడం ఛాతి ఎముకలు కింది భాగాన గుంతలు పడడం, ముక్కుపూటలు ఎగవేయడం ప్రమాదకరమైన లక్షణాలని ఈ వ్యాధి నివారణ కోసం 6 నెలలు తల్లిపాలు మాత్రమే పట్టడం,వ్యాధి నిరోధక టీకాలు వేయించడం, దగ్గినప్పుడు తుమ్మినప్పుడు నోటికి రుమాలు అడ్డు పెట్టుకోవడం, సరిపడా అనుబంధ పోషకాహారం ఇవ్వడం,క్రమం



తప్పకుండా విటమిన్ ఏ ద్రావణం ఇవ్వడం, చిన్నపిల్లలను వెచ్చగా ఉంచడం, చేతులు తరచుగా నీటితో శుభ్రం చేసుకోవడం, తేమ మరియు చల్లని వాతావరణానికి దూరంగా ఉంచడం, జన సమర్థ ప్రదేశాలకు పిల్లలను తీసుకొని పోకుండా ఉండడం యాంటీబయటిక్స్ మందులు వాడడం, ముఖ్యంగా వాయు కాలుష్య నివారణ, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఈ నిమోనియా వ్యాధి నివారణ కోసం నవంబర్ 12వ తేదీ నుండి 20 25 ఫిబ్రవరి 25వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ఆశాలు, ఏఎన్ఎమ్స్ ఇతర వైద్య సిబ్బందిఇంటింటి సర్వే నిర్వహించి నిమోనియా వ్యాధితో బాధపడుతున్నటువంటి పిల్లలను వృద్ధులను గుర్తించి వ్యాధి నయం కావడానికి అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని డిఎంహెచ్ఓ ఒక ప్రకటనలో తెలియజేశారు జిల్లాలో వైద్య సిబ్బంది నిమోనియా వ్యాధి నివారణ కోసం అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా నిమోనియా పై అవగాహన కలిగించడం కోసం పోస్టర్స్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అనుపమ జేమ్స్, డాక్టర్ గంగాధర్ రెడ్డి స్టాటిస్టికల్ అధికారి మహమ్మద్ రఫీ, కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, డిఎస్ వి రాజు పాల్గొన్నారు.

# ప్రజా పోరును విజయవంతం చేయండి

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 14న చేపట్టిన జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సిపిఎం ఆధ్వర్యంలో మంళవారం పోస్టర్ను విడుదల చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయం లో సిఐటియు నాయకులు ఈ ఎస్ వెంకటేష్, సాంబశివ, వ్యవసాయ కార్మిక నాయకులు వెంకటేష్, సిద్దు, ఆధ్వర్యంలో పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలకు కవస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో నాన్పుడు ధోరణి అవలంబిస్తుందని, ఉచిత గ్యాస్ ,ఉచిత ఇసుక, ప్రవేశపెట్టినా వాటికి పలు నిబంధనలను చూపించి ప్రజలకు అందకుండా చేస్తున్నారని, గతంలో ఇసుక ఐదువేలకే లభిస్తూ ఉంటే ఇప్పుడు అది 8000 అవుతోందని ఇసుక విధానంలో మార్పు తేవాలని, మహిళల పట్ల రోజురోజుకు పెరిగిపోతున్న అఘాయిత్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్ పై జిల్లాకు ప్రాధాన్యత లేదని, సూపర్ సెక్స్ పథకాలకు బడ్జెట్లో స్థానం లేదని మరి వాటిని ఎలా



అమలు చేస్తారని ప్రశ్నించారు. విద్యుత్ బిల్లు విషయములో ఎప్పుడో వాడిన విద్యుత్తుకు ఇప్పుడు బిల్లులు దండుకోవడం న్యాయమానీ ప్రశ్నించారు. పేదలకు ఐదు లక్షలు గృహాలను మంజూరు చేస్తామని నేటికి దాని ఊసే లేదని విధివిధానాలు ప్రకటించలేదని తెలిపారు. దానికి బడ్జెట్లో ఎలాంటి కేటాయింపులు లేవని తెలిపారు. కొత్త జిల్లాలలో శాశ్వత భవనాల నిర్మాణం కొరకు ఎలాంటి బడ్జెట్ కేటాయించలేదని, ఒక్కొక్క జిల్లాలలో దాదాపు 200 కార్యాలయాలు ఏర్పాటు చేయాల్సి ఉందని కొత్త జిల్లాల ఏర్పాటు విషయంలో జిల్లా కార్యాలయాలకు బడ్జెట్ కేటాయింపు లేదని ఇది సరైంది కాదని దీనిని సవరణ చేయాలని సిపిఎం పార్టీ తరపున ఆయన కోరారు.



# చదువుకున్న పాఠశాలకు రూ.5వేలు విరాళం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** తను చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం జీవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్ రూ.5వేలు విరాళాన్ని మంగళవారం అందచేశారు. ఈ సందర్భంగా శివశంకర్ నాయక్ మాట్లాడుతూ బ్రహ్మసముద్రం మండలం బొమ్మగానిపల్లి వంక తండా గ్రామంలో తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలకు తన వంతు సహాయంగా అందచేశామన్నారు. చదువుకున్న ప్రతి ఒక్క యువత తమ గ్రామానికి సహాయ సహకారాలు అందించినప్పుడే విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడి వారి గ్రామాలకు సహాయం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు సేవా గుణం ఏర్పరుచుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం ఇన్చార్జ్ ఎంపీడీవో నంద, వైస్ ఎంపీపీ వెంకటేష్ నాయక్, సర్పంచ్ ఆదినారాయణ రెడ్డి, గ్రామంలోని యువకులు యోగానంద, కిషోర్ నాయక్, వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.

# క్రిస్టియన్ల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్‌లోనే క్రిస్టియన్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేశారని టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు పేర్కొన్నారు. మంగళవారం ఆయన నగరంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర తొలి బడ్జెట్ సమావేశంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వము క్రిస్టియన్ మైనార్టీ సంక్షేమం కోసం రూ.151 కోట్లు కేటాయించడంపై కృతజ్ఞతలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి క్రిస్టియన్ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసి క్రైస్తవులకు అన్యాయం చేశాడని తెలిపారు.రాబోయే రోజుల్లో క్రైస్తవులకు మరింత న్యాయం చేసే విధంగా కూటమి ప్రభుత్వం ఉంటుందని, నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ బాబు క్రైస్తవ మైనార్టీలకు వెన్నంటే ఉంటారని తెలిపారు. రాబోయే రోజుల్లో క్రైస్తవ మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు వస్తాయని ఈటె స్వామిదాసు అన్నారు.

# విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ 20 నుంచి రాష్ట్ర వ్యాప్త నిరసనలు..

### – సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ ఈనెల 20 నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన నగరంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ రూ.2,94,427 కోట్లతో ప్రవేశపెట్టిందని, ఈ బడ్జెట్‌లో ఆశించినంత ప్రయోజనాలు ఏమాత్రం వర్తిస్తుందో చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకు రాకుండా ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు.రూ. 6,72 కోట్ల రూపాయలు ప్రజలపై విద్యుత్ భారం డిసెంబర్లో లోగా వస్తుందని, రూ.11 వేల కోట్ల రూపాయల పెంచాల అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయడం సరికాదన్నారు. ఈనెల 19 లోపల అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడంతో సిపిఐ పార్టీ తరపున అభ్యంతరాలను లేఖ ద్వారా రాయడం జరిగిందన్నారు. విద్యుత్ చార్జీలకు నిరసనగా ఈనెల 19న విజయవాడలో భారీ ఎత్తున వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పట్టాల విషయంలో పట్టణాలలో రెండు సెంట్లు గ్రామీణ స్థాయిలో మూడు సెంట్లు ఇస్తూ ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలన్నారు. సోషల్ మీడియాలో రాజకీయాలకు సంబంధం లేని కుటుంబ సభ్యులపై బూతులు మాట్లాడడం నీచమైన చర్య అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ స్థాయిలో మూడు సెంట్లు ఇంటి పట్టాలు ఇవ్వాలని, ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు.సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణస్వామి, నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు సి. లింగమయ్య, నగర కార్యదర్శి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ హామీల అమలుకు బడ్జెట్‌లో అరకొర నిధులు

## – కూటమి ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి విమర్శ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ హామీల అమలుకు రాష్ట్ర బడ్జెట్లో కూటమి ప్రభుత్వం అర కొర నిధులు కేటాయించి మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే, ఉరవకొండ వైసీపీ ఇన్చార్జ్ వై విశ్వేశ్వర రెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు అధికారమే లక్ష్యంగా ఆచరణకు సాధ్యం కానీ సూపర్ సిక్స్ హామీలను కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆరు నెలలకు కావస్తున్న అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆయన ధ్వజమెత్తారు. ముఖ్యంగా రైతులకు పంట పెట్టుబడి సహాయం రూ. 20,000, విద్యార్థులకు తల్లి వందనం కింద రూ 15, 000, రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 18 నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 1500 ఆర్థిక సహాయం ఇంకెప్పుడు ఇస్తారు, అమలు చేస్తారని ప్రశ్నించారు.గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేశారని గుర్తు చేశారు.



కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు హరీష్ యాదవ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగానికి బడ్జెట్లో నిధులు పెంచాలి..

## – యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శాసన సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి నిధులు 9.8 శాతం మాత్రమే కేటాయించిందని, ఇది గత బడ్జెట్లతో పోల్చితే చాలా తక్కువగా వున్నాయని, ఈ నిధులు ప్రభుత్వ విద్యారంగాభివృద్ధికి ఏ మాత్రం ఉపయోగం పడవని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య తెలిపారు. గత ప్రభుత్వం పాఠశాల విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, దానిని తిరిగి పునర్మించే పని ఈ ప్రభుత్వం చేస్తుందని ఉపాధ్యాయులు భావిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి చాలా తక్కువ నిధులు కేటాయించడం తీవ్ర నిరాశ పరిచిందని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి 30 శాతం నిధులు తమ బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించాలని చెప్పిన కొఠారి కమిషన్ సిఫార్సుల దరిదాపుల్లో కూడా ఈ బడ్జెట్ కేటాయింపులు రాకపోవడం శోచనీయమని తెలిపారు. నాడు నేడు పనులు నిధులు లేక సగంలో నిలిచిపోవడం వల్ల నూతనంగా నిర్మించిన గదులు నిరుపయోగంగా



మారాయని, వాటిని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం కోసం నిధుల కేటాయింపు ఈ బడ్జెట్లో లేవని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల గురించి, 12వ పిఆర్సికి సంబంధించిన అంశాలు గాని ఈ బడ్జెట్లో ప్రస్తావించక పోవడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా అందించడం కోసం బడ్జెట్లో నిధులను పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులకు ఆసక్తిని పెంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్థిక బకాయిల చెల్లింపులు, 12వ పిఆర్సి అమలుకు తగు చర్యలు తక్షణం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆస్తి విషయంలో రక్త సంబంధీకులే మోసం చేశారు...

## – పోలీసులను ఆశ్రయించాం

## – మీడియాతో శాంతి స్వరూప్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆస్తి విషయంలో రక్త సంబంధీకులే తమను మోసం చేశారని సాఫ్ట్వేర్ ఇంజనీర్ శాంతి స్వరూప్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నగరంలోని ప్రెస్క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. తన ప్రమేయం లేకుండా తన బంధవులు ఫోర్జరీ సంతకాలతో తన ఆస్తిని కాజేశారని ఆరోపించారు. అదేవిధంగా తన తండ్రిని దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బలవంతంగా తన తండ్రి చేత వీలునామా రాయించారని, అందులో తన తండ్రిని బెదిరించి సంతకాలు చేయించారని ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశానని, పోలీసులు ఎఫ్ఆర్ఐ నమోదు చేసినట్లు శాంతి స్వరూప్ తెలిపారు. తనకు జరిగిన అన్యాయంపై పోలీసు శాఖ సత్వరమే స్పందించి అన్ని విధాలా తనకు సహకరించిందని చెప్పారు. ప్రతి విషయంలోనూ తనకు అండగా నిలిచిన పోలీస్ విభాగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కేసును సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తనకు తగిన న్యాయం చేయాలని శాంతి స్వరూప్ కోరారు.

# జిల్లాస్థాయి కరాటే పోటీలలో విద్యార్థుల ప్రతిభ..

హిందూపురం మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లా ముదిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి కరాటే పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఎంపికైన వారు బాలురు అండర్ 14 బాయ్స్ జాన్ విక్టర్ మహమ్మద్ జై శోభన్ కైఫ్ లవన్ కుమార్ సాజిద్ ఖాన్ సుదీప్ రెడ్డి అండర్ 14 గర్ల్స్ డింబు శ్రీ అన్విత యాసిని మంజుశ్రీ గౌరీ అనన్య సాయి హిమనీ యాలిని జ్ఞాన చరిత అండర్ 17 గర్ల్స్ భావన వర్షిత నాగ వర్షిత దీపిక శరణ్య సమీరా రెడ్డి హాసిని రెడ్డి నేహా అండర్ 17 బాయ్స్ మహీధర్ నాయక్ నూర్ మొహమ్మద్ వేణు తేజ అకీబ్ రాహుల్ కైఫ్ లక్ష్మీనరసింహారెడ్డి ,లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రటరీ మొరార్జీ యాదవ్, సురేష్ పిడి, హెడ్మాస్టర్ సుధామణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫైరోజ్, పిడి నాగమణి, కరాటే మాస్టర్లు జనార్ధన్ రెడ్డి, మురళీకృష్ణారెడ్డి, షేక్షావలి, షాకీర్, ఇన్యత్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# అనంతలో శ్రీ అద్వైతానంద భారతి స్వామి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : శృంగేరి పీఠం కోలార్ జిల్లా ఆవ ని శంకరమఠం పీఠాధిపతులు శ్రీ అద్వైతానంద భారతి స్వామి నగరంలోని పలు దేవాలయాలను సందర్శించారు. కోలార్ జిల్లా నుండి హైదరాబాదు కోటి దీపోత్సవంలో పాల్గొనడానికి మార్గమధ్యంలో అనంత లో బస చేశారు. శారద నగర్ లోని శ్రీ శృంగేరి శంకరమఠం లో ఉదయం చంద్రమౌళేశ్వర స్వామికి పూజలు నిర్వహించి, అనుష్టాన ప్రక్రియలను నిర్వహించారు. దర్శనమిచ్చి ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం పాతూరు లోని శ్రీ దత్తాత్రేయ శృంగేరి శంకర మఠం ఆలయంలో పూజలు నిర్వహించారు. ఒకటో రోడ్డు లోని శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో స్వామివారికి వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అతి పురాతనమైన పరమేశ్వరుని శివలింగానికి పూజలు నిర్వహించి భక్తులకు ఆశీర్వాదాలు చేశారు.

# గ్రామాల్లో పోలీసుల తనిఖీలు



తాడిపత్రి మేజర్ న్యూస్:మండల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం డీస్పీ రామకృష్ణుడు , సీఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి పర్యటించారు. గ్రామాల్లో ఉన్న పోలీస్ పికేట్లును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గంగాదేవి పల్లి గ్రామంలో అనుమానితుల ఇళ్లల్లో తనిఖీలు చేపట్టారు.అనంతరం డీస్పీ రామకృష్ణుడు గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఏవైనా సమస్యలుంటే శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. లేదా పోలీసుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. అలా కాదని గొడవలకు దిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# ఎమ్మెల్యేల అవగాహన సదస్సులో పాల్గొన్న జేసీ



తాడిపత్రి మేజర్ న్యూస్ : అమరావతి అసెంబ్లీ కమిటీ హాల్లో సభాపతి అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పార్లమెంట్ రీసెర్చ్ స్టడీస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సు మంగళవారం ఏర్పాటు చేశారు. సభలో బడ్జెట్ ప్రవేశ పెట్టడం నుంచి ఆమోదించే వరకు జరిగే ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఈసదస్సు లో తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి పాల్గొన్నారు.

# తులసాంబ దేవి జయంతి, బ్రహ్మోత్సవ వేడుకలకు తరలి రండి



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గోపి దేవర పల్లి గ్రామంలో వెలిసిన తులసాంబ దేవి జయంతి మరియు బ్రహ్మరథోత్సవాలను 12.11.24 నుండి 14.11.24 వరకు నిర్వహిస్తారని గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించారు. కావున నియోజకవర్గంలోని ప్రజలందరు, తులసాంబాదేవి జయంతి మరియు బ్రహ్మ రథోత్సవాలలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సీనియర్ వైసీపీ నాయకుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామ దేవత తులసాంబ దేవి సన్నిధిలో ఆహ్వాన పత్రిక కుప్రత్యేక పూజలు నిర్వహించి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపి దేవరపల్లి సీనియర్ వైసీపీ నాయకుడు మాజీ సర్పంచ్ ప్రభాకర్ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పెన్నానది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన డీఎస్పీ

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల పరిధిలోని తరిమెలలో ఇసుక రవాణా జరుగుతుందన్న నేపథ్యంలో అనంతపురం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు మంగళవారం పెన్నా నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు. పెన్నా నది ఒడ్డున అక్రమంగా ఇసుక రవాణా చేయకుండా పోలీసులు గస్తీ ఏర్పాటు చేసామని హిటాచీలు, జెసిబిలు, టిప్పర్లు, భారీ వాహనాలు లాంటివి పెట్టి అక్రమంగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్టానికి వ్యతిరేకంగా ప్రదర్శిస్తే శిక్షలు ఖరారు చేస్తామని అనంతపురం రూరల్ డిఎస్పి వెంకటేశు తెలిపారు. ఈ కార్యక్రమంలో



వీఆర్వో నవీన్ కుమార్ ,పోలీస్ సిబ్బంది తిమ్మరాజు, పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశము బుధవారము మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నిర్వహించబడునని ఎంపీడీఓ సరస్వతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ సమావేశమునకు జిల్లా ప్రాదేశిక సభ్యులు ఉపాధ్యకులు-1, ఉపాధ్యకులు-2, మండల ప్రాదేశిక సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు మరియు గ్రామ పంచాయతీ సర్పంచులు సదరు సమావేశమునకు హాజరు కావాలసినదిగా ఆమె కోరారు. అదే విధంగా మండలములోని వివిధ శాఖాధికారులు తమ నివేదికలతో ఈ సమావేశమునకు హాజరు కావాలసినదిగా ఎంపిడిఓ సూచించారు.

## మాజీ మంత్రి రఘువీరారెడ్డిని కలసిన డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి, సిడబ్ల్యుసి మెంబర్ డాక్టర్ రఘువీరారెడ్డిని నీలకంఠాపురం లో మంగళవారం నాడు, ఆయన నివాసంలో సత్య సాయి జిల్లా డిసిసి అధ్యక్షులు ఎంహెచ్ ఇనాయతుల్లా మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు కోటా సత్యం, అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షులు మధుసూదనరెడ్డి, పలువురు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై పలు అంశాలపై చర్చించినట్లు వారి పేర్కొన్నారు.

## డిప్యూటీ సిఎస్ఆర్ఎమ్ఓగా డాక్టర్ హేమలత

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డిప్యూటీ సి ఎస్ ఆర్ ఎమ్ ఓ గా డాక్టర్ హేమలత నియమిస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేస్తారు. సూర్య దినపత్రిక గతంలోనూ హెచ్చరించిన నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న డిప్యూటీ సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ పద్మజ సెలవు పై వెళ్లిపోవడంతో ఆమె స్థానంలో ఈమెకు బాధ్యతలను అందించారు. దీంతో ఆసుపత్రిలో గందరగోల పరిస్థితి నెలకొంది.

## ముగ్గురు బైక్ దొంగల అరెస్ట్..

**- 6 ద్విచక్ర వాహనాల స్వాధీనం**




తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణంలో బైకు చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు ని పట్టణ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు పట్టణ పరిధిలోని చుక్కలూరు రోడ్డు బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న నారాయణ, పెద్దన్న, రఫీ లను తనిఖీ చేయగా ఎటువంటి పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు గుర్తించినట్లు తెలిపారు. వారిని అదుపులకు తీసుకొని చోరీకి గురైన ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సాయి ప్రసాద్ తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు.

## పంచాయతీ అభివృద్ధిపై శిక్షణా తరగతులు




పామిడి. మేజర్ న్యూస్ : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో తేజోష్ణ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ 2025 %-%26 అభివృద్ధి ప్రణాళిక నిమిత్తం మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు డిఎల్డీవో విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులను వెంటనే గుర్తించి నిర్వహించేలా చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, విఓ ప్రెసిడెంట్లు,ఇఓఆర్డీ విజయకుమార్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.